**WANTED**

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091



Facebook.varadhi telangana

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 72
ఆదివారం
17.11.2024


# శిండే, అజిత్ పవార్ గుజరాత్ గులాంలు

తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది

- ప్రజా తీర్పును శిండే, అజిత్ పవార్ కాలరాసారు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

"శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజకవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉ ద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉ ద్యోగాలు ఇవ్వలేదన్నారు.



**చంద్రాపూర్, నవంబర్ 16 :** మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు.. హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉ ంటా అన్నారు.

మిగతా 2 లో

## మూసీ బాధితులకు బిజెపి అండ

బాధితులతో కలిసి నిద్రపోతున్నా: కిషన్ రెడ్డి



02



## కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

డిఎన్ఏ పరీక్ష చేయించుకుంటే మంచిది

మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు

03



## ఉగ్రవాదులు భారత్‌ను భయపెట్టలేరు

బాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది

హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబర్ 16 :** ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు.శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను.

మిగతా 2 లో




## రెచ్చగొట్టే ప్రసంగాలు

ఒవైసీ బ్రదర్స్‌పై ఈసీకి ఫిర్యాదు

ఎలక్షన్ ఆఫీసర్, పోలీసు కమిషనర్‌కు శివసేన లేఖ

02



## బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు..

- కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గులాబీ గూటికి కాంగ్రెస్ నేతలు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

3 లో



02

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు

## రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?

- విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?
- ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం దుర్మార్గం
- ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్

02



## ఎన్నికల వేళ పరస్పర విమర్శలు

ఎన్నికల సంఘానికి బిజెపి, కాంగ్రెస్ ఫిర్యాదు

సంయమనంగా ఉండాలంటూ ఇసి లేఖ

02






## ఓయూ వద్ద మూడెంచల భద్రత

వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలించిన ఏబీవీపీ కార్యకర్తలు

2 లో

## శంషాబాద్ విమానానికి బాంబు బెదిరింపు



02

## లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

- ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- ఇలాంటి ఘటనలు సహించబోమన్న ఛైర్మన్

2 లో..




## లగచర్ల దర్యాప్తు ముమ్మరం

- మరో 8 మంది అరెస్టు
- కలెక్టర్‌కు అదనపు భద్రత

**వికారాబాద్, నవంబర్ 16 :** లగచర్లలో అధికారులపై దాడి కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. తాజాగా మరో 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వీరిని పరిగి పోలీసు

మిగతా 2 లో

# ఉగ్రవాదులు భారత్‌ను భయపెట్టలేరు

మొదటి పేజీ తరువాయి

ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు.అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు.స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. "మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

# ఓవైసీ బ్రదర్స్ పై ఈసీకి ఫిర్యాదు!

**హైదరాబాద్, నవంబర్ 16 :** ప్రజల మధ్య కల్లోలం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, ఆయన సోదరుడు అక్బరుద్దీన్ ఓవైసీలపై చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్, ముంబై పోలీసు కమిషనర్‌కు శివసేన లేఖ రాసింది. ఇటీవల షోలాపూర్ లో జరిగిన ఓ బహిరంగ సభలో వీరు ఇచ్చిన ప్రసంగాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఆరోపించింది. ఈ మేరకు శివసేన సోషల్ మీడియా ఇంఛార్జ్ రహూల్ కనాల్ పోల్ ప్యానెల్ రాసిన లేఖలో ఓవైసీ సోదరులు తమ ప్రసంగాల ద్వారా రాష్ట్రంలోని వివిధ వర్గాల వారి మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. ఓవైసీ సోదరుల ప్రసంగంలో ప్రజాశాంతికి భంగం కలిగించే ప్రకటనలు ఉన్నాయని తెలిపారు. మతం ప్రాతిపదికన శత్రుత్వం, మతాల మధ్య విభజను సృష్టించడం లాంటివి ఉన్నాయని పేర్కొన్నారు. మత సామరస్యానికి విఘాతం కలిగించడం, సమాజంలో అశాంతి సృష్టించడం లక్ష్యంగా ఓవైసీ సోదరుల ప్రసంగం ఉందని, వారి ప్రసంగంలో నేరపూరిత కంటెంట్ స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. వారి ఉద్వేగభరితమైన ప్రసంగాల వల్ల ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఓవైసీ సోదరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఓవైసీ బ్రదర్స్ ప్రసంగం వీడియో ఆధారంగా సమగ్ర విచారణ జరిపి దర్యాప్తు చేయాలని పోలీసులను కోరారు. చర్యలు తీసుకుంటేనే మరోసారి ఇలాంటివి జరగకుండా ఉంటాయని అధికారులకు తెలిపారు.

# ఎన్నికల వేళ పరస్పర విమర్శలు

**న్యూఢిల్లీ,నవంబర్16 :** మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్ష పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారంటూ భాజపా, కాంగ్రెస్ నేతలు ఇటీవల ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఈసీ.. ఇరు పార్టీల అధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గేలకు వేర్వేరుగా లేఖలు రాసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ ఈసీకి ఇటీవల కమలదళం ఫిర్యాదు చేసింది. మరోవైపు.. కేంద్ర మంత్రి అమిత్ షా కూడా ఇదే తప్పిదానికి పాల్పడ్డారంటూ హస్తం పార్టీ సైతం ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలోనే తమ నేతలపై వచ్చిన ఫిర్యాదులపై ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట కల్లా అధికారిక వివరణ ఇవ్వాలని ఇరుపార్టీల అధ్యక్షులకు ఎన్నికల సంఘం ఆదేశించింది. సంబంధిత ఫిర్యాదులనూ రెండు పక్షాలకు చేరవేసింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా స్టార్ క్యాంపెయినర్లకు చేసిన సూచనలను ప్రస్తావించింది. జాతీయ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు ఇతరులకు ఆదర్శంగా మెలగాలని, సమాజంలో సున్నితమైన కూర్పును పాడుచేయొద్దని లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈసీ సూచించింది. తమ మాటలు, ప్రస్తావనల్లో సంయమనం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా అగ్రనేతలపైనే ఉందని పేర్కొంది. ఇదే విషయాన్ని ఎన్నికల సంఘం తాజాగా మరోసారి గుర్తుచేసింది. ఇదిలా ఉండగా.. ఝార్ఖండ్‌లో ఇప్పటికే ఒకదశ ఎన్నికలు ముగిశాయి. ఈ నెల 20న ఝార్ఖండ్ రెండోదశతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

## విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**హైదరాబాద్, నవంబర్ 16 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి చరవాణిలను పోలీసులు విశ్లేషించారు. నిందితుల చరవాణిల్లో కాల్ డేటా ఆధారంగా రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తున్నారు. జైపాల్ యాదవ్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేయనున్నారు.

# శంషాబాద్ విమానానికి బాంబు బెదిరింపు

**హైదరాబాద్, నవంబర్ 16 :** శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు.

# శిండే, అజిత్ పవార్ గుజరాత్ గులాంలు

మొదటి పేజీ తరువాయి

ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్??, షోలాపూర్? నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హెూరాహెూరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య,




తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు

**హైదరాబాద్, నవంబర్ 16 :** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని %uఃూాజ% సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

# రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?

## ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, నవంబర్ 16 :** ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్టులను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ.. ఏబీవీపీ నాయకులపై పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు.అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు బండి సంజయ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు బండి సంజయ్.

# కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

## అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు



**న్యూఢిల్లీ, నవంబర్ 16 :** బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారం లోగా తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది.నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ%ూ% "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. " రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహారాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జార?ండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ%ూ% కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

# లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

**హైదరాబాద్,నవంబర్16 :** సీఎం రేవంత్ రెడ్డి పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. లగచర్లలో రైతులు దాడులు చేశారన్న నెపంతో పోలీసులు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు విమర్శించారు. బాధిత మహిళలతో కలిసి శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు తమపై పోలీసులు దాడికి పాల్పడ్డారని కమిషన్‌కు వివరించారు. రైతులు దాడులు చేశారనే కారణంతో అర్ధరాత్రి ఇంటిపైకి వచ్చి బూతులు తిట్టారని.. వేధించారని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనులపై దురహంకారంతో వ్యవహరిస్తూ వారి భూములు లాక్కుకుంటారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గంలో రైతులను మెప్పించడంలో వైఫల్యం చెందిన ముఖ్యమంత్రి... ఈ రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మెప్పిస్తాడో చెప్పాలన్నారు. రేవంత్ సీఎం అయితే మాకు లాభం జరుగుతుందని గిరిజనులు అనుకుంటే వారి పొట్టకొడుతున్నాడని విమర్శించారు. ఫార్మా కంపెనీ కారణంగా కాలుష్యంతో జీవితాలు ఆగమవుతాయని లగచర్లలో చిన్న పిల్లలు కూడా చెబుతున్నారని.. ఈ రేవంత్ రెడ్డికి మాత్రం ఎందుకు సోయి లేదో చెప్పాలన్నారు. 'కడుపు కాలి తిరగబడితే వారిపై నాన్ బెయిల్ కేసులు పెట్టడమేంటని అన్నారు. లగచర్లలో నిజానికి ఎస్సీ, ఎస్టీలపైనే దాడి జరిగిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులు దాడులు చేశారన్న నెపంతో మహిళలపై పోలీసులు అసభ్యకంగా ప్రవర్తించారని మండిపడ్డారు. వెంటనే ఆ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు అత్యాచార కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మహిళపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తోందన్నారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కమిషన్‌ను కోరామని ఆయన చెప్పారు. ఎస్సీ, ఎస్టీ మహిళలపై దాడులను నియంత్రించే విషయంలో కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పారు. అత్యాచార ఆరోపణలకు సంబంధించి విచారణ జరుపుతామన్నారు. త్వరలోనే లగచర్లలో కమిషన్ పర్యటిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని గట్టిగా చెప్పారు. ఫార్మా కంపెనీ కారణంగా భూములు కోల్పోతున్న గ్రామస్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలున్నారు.

# లగచర్ల దర్యాప్తు ముమ్మరం

మొదటి పేజీ తరువాయి

స్టేషన్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసులో ఇప్పటికే 17 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉన్నారు, మిగతా 16 మందిని పరిగి నుంచి సంగారెడ్డి జైలుకు తరలించారు. మరోవైపు లగచర్ల ఘటనపై వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీ మహేశ్ భగవత్ వివరాలు సేకరిస్తున్నారు. లగచర్లతో పాటు పరిసర గ్రామాల్లో పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. పరారీలో ఉన్నవారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఇదిలావుంటే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి జరిగిన క్రమంలో ఆయనకు భద్రతను పెంచారు. కలెక్టర్‌కు అదనంగా ఇద్దరు ఏఆర్ గన్‌మెన్‌లను పోలీస్ శాఖ కేటాయించింది. ఇండస్ట్రియల్‌కారిడార్ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై లగచర్లలో దాడి జరిగిన సంగతి తెలిసిందే. వికారాబాద్ జిల్లా దుద్యాల, లగచర్ల, పోలేపల్లిలోని 1,350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్‌ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. మొదట ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని అనుకున్నా స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఇందులో భాగంగానే దుద్యాలలో అధికారులు గ్రామసభ, ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. తీరా అక్కడికి వెళ్లగానే దాడికి పాల్పడ్డారు.

# ఆర్జీయూకేటీ వద్ద మూడెంచల భద్రత

**బాసర, నవంబర్ 16 :** విద్యార్థిని ఆత్మహత్యపై బాసర ఆర్జీయూకేటీ ముట్టడికి ఏబీవీపీ పిలుపునిచ్చింది. దీంతో విద్యాలయం వద్ద అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాన ద్వారం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు తరలివస్తుండటంతో బాసర రైల్వే స్టేషన్, అమ్మవారి ఆలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వచ్చినవారిని వచ్చినట్లు అరెస్టు చేసి సమీపంలోని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. అమ్మవారి దర్శనానికొచ్చిన భక్తులను కూడా అనుమానంతో అదుపులోకి తీసుకుంటు న్నారు. మీడియా ప్రతినిధులపై కూడా పోలీసులు ఆంక్షలు విధించారు. జర్నలిస్టుల సెల్‌ఫోన్లు తీసుకుని వీడియోలను డిలీట్ చేశారు. ఇక నిజామాబాద్‌లోనూ ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. 11న స్వాతిప్రియ ఆత్మహత్య చేసుకున్నది. బలవన్మరణానికి అధికారులు నిర్లక్ష్యమే కారణమని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు. ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలంటూ ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది.

# మూసీ బాధితులకు బిజెపి అండ

**హైదరాబాద్,నవంబర్16 :** మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను భాజపా తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం బాధిత ప్రాంతాల్లో వారితో కలిసి నిద్రపోతున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతమైన అంబర్‌పేట తులసీనగర్‌లో బాధిత కుటుంబాలతో కలిసి రాత్రి బస చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, ఎప్పుడు బుల్డోజర్‌తో ఇల్లు కూలగొడతారో అనే భయంతో ప్రజలున్నారని చెప్పారు. ప్రజలకు భరోసా కల్పించేందుకే భాజపా అనేక బస్తీల్లో రాత్రి బస చేస్తుందన్నారు. మూసీ బాధితుల బాధ్యత తమ పార్టీ తీసుకుంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు.



# బీఆర్ఎస్ ఒక సామాన్య శక్తి కాదు



- బీఆర్ఎస్‌కు లక్షలాది మంది కార్యకర్తలు
- కుల, మతాలకు అతీతంగా బీఆర్ఎస్ పాలన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 16 : మాజీ సీఎం కేసీఆర్ అంటే ఓ వ్యక్తి కాదని.. ఆయన దేశానికి ఒక దిక్సూలా మారి రాష్ట్రం సాధించిన విషయం అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

## అబద్ధపు హామీ నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతున్న రేవంత్

### జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్

**హైదరాబాద్, నవంబర్ 16 :** అబద్దపు హామీలు నమ్మి ఓట్లేస్తే రైతులను నట్టేట సీఎం రేవంత్‌రెడ్డి ముంచుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సన్నాలకు 500 బోనస్ ఇస్తామని చెప్పి అనేక కొర్రీల పేరుతో దుమ్మా కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 420హామీల కాంగ్రెస్ పాలనో రైతుభరోసా రూ.15 వేలు రాలేదని, 2 లక్షల రుణమాఫీ కాలేదని, 24 గంటల ఉచిత కరెంటు మాయమైందని విమర్శించారు. పంటల కొనుగోళ్లు చెయ్యలేదని, ధాన్యం క్వింటాలుకు బోనస్ ఇయ్యలేదన్నారు. జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'శేలు దప్పినోడు శేను వెడ్తె వడగండ్ల వానొచ్చి పోయిందని. 420 హామీల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రూ.15 వేలు రాకపాయె. రుణమాఫీ రూ.2 లక్షలు కాకపాయె. 24 గంటల ఉచిత కరంటు మాయమాయె. పంటల కొనుగోళ్లు చెయ్యకపాయె. వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యకపాయె. అబద్దపు హామీలు నమ్మి ఓట్లేస్తే భస్మాసుర హస్తం కాటేస్తుంది.. జాగో తెలంగాణ' అంటూ ట్వీట్ చేశారు.

## మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో

### తుమ్మితే ఊడిముక్కు సీఎం రేవంత్ పదవి

**హైదరాబాద్, నవంబర్ 16 :** మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.



# ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

### పదకొండు నెలల్లో మెరుగైన పాలన
### కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
### విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
### తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, నవంబర్ 16 :** గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్ లో నిర్వహించబోయే మహిళా సదస్సులో లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు.ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం 9నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందన్నారు.

# కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

### డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది
### మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు



**వరంగల్, నవంబర్ 16 :** కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా? ... డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్థించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినొన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

## 16 డ్రోన్లు స్వాధీనం



**చండీఘడ్, నవంబర్ 16 :** పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద సుమారు 16 డ్రోన్లను బోర్డర్ సెక్యూర్టీ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గడిచిన వారం రోజుల నుంచి ఆ డ్రోన్లను సీజ్ చేశారు. దీనికి తోడు 16 కిలోల మత్తుపదార్థాలను కూడా బీఎస్ఎఫ్ దళాలు పట్టుకున్నాయి. ఆ స్మగ్లింగ్ కేసులో ఇద్దర్ని అరెస్టు చేశారు. నవంబర్ 9 నుంచి 15వ తేదీ వరకు 16 డ్రోన్లను కూల్చివేసినట్లు అధికారులు చెప్పారు. గతంలో ఓ వారంలో అత్యధికంగా 10 డ్రోన్లను సీజ్ చేసేవాళ్లమని, కానీ ఇప్పుడు ఆ సంఖ్య పెరిగినట్లు బీఎస్ఎఫ్ అధికారి తెలిపారు. అమృత్‌సర్, తార్న్ తరన్, గురుదాస్‌పూర్ సెక్టార్లలో ఆ డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది 216 డ్రోన్లను రికవరీ చేశారు. అయితే 2023లో మొత్తం 107 డ్రోన్లను స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ భూభాగం నుంచి ఎగురుతున్న ఆ డ్రోన్లతో నార్కోటిక్ పదార్థాలు, ఆయుధాలు, నకిలీ కరెన్సీ సరఫరా చేస్తున్నారు.

# ఏపీ సీఎం ఇంట విషాదం

### అనారోగ్యంతో కన్నుమూసిన చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి
### హుటాహుటిన ఢిల్లీ నుంచి వచ్చిన చంద్రబాబు




**అమరావతి, నవంబర్ 16:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంట విషాదం నెలకొంది. చంద్రబాబు సోదరుడు, టీడీపీ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇవాళ (శనివారం) ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు తన సోదరుడి మరణవార్త తెలియగానే పర్యటనను రద్దు చేసుకుని స్వగ్రామానికి బయలుదేరారు. ఆదివారం ఉదయం స్వగ్రామం నారావారిపల్లెలోనే రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కాగా రామ్మూర్తి నాయుడు గతంలో 1994 నుంచి 1999 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన చంద్రగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన 1999 అసెంబ్లీ ఎన్నికల్లో గల్లా అరుణ కుమారి చేతిలో ఓటమిపాలవడంతో రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే ఆయన మొదటి నుంచి తిరుపతిలో ఎక్కువగా ఉండటంతో పార్టీలో పెద్దగా పాపులర్ కాలేకపోయారు. కాగా నారా రామ్మూర్తి నాయుడు కుమారుడే సినిమా నటుడు నారా రోహిత్. నారా రోహిత్ ఇప్పటికే హీరోగా పలు సినిమాల్లో నటించాడు. రామ్మూర్తి నాయుడు మరణవార్తతో స్థానిక టీడీపీ శ్రేణుల్లో విచారం నెలకొన్నది.



# మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలి

### మూసీ ప్రక్షాళనకు సహకరించండి
### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి




హైదరాబాద్,నవంబర్ 16 (ఆర్ఎన్ఎ): మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకునేందుకే బీజేపీ బస్తీ నిద్రకు పలుపునిచ్చిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మూసీ వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. అక్కడి ప్రజలతో కలిసి నిద్రించి, వారితో భోజనం చేసి యోగక్షేమాలు తెలుసు కుని వస్తే తప్పు లేదని.. కానీ ప్రభుత్వం కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవద్దన్నారు. ప్రధాని మోదీ సబర్మతి, గంగా రివర్ ఫ్రంట్ ప్రక్షాళన చేసినప్పుడు మీరు ఎలాగైతే సహకరించారో.. ఈరోజు మూసీ ప్రక్షాళనకు కూడా సహకరించాలని కోరారు. దక్షిణ భారతదేశాన్ని కూడా గుజరాత్ మోడల్ లాగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలన్నారు. మూసీపై బీఆర్ఎస్, బీజేపీ దోస్తీ నడుస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. 'కిషన్ రెడ్డి .. మా ఛాలెంజ్ ఒక నైట్ కాదు మూడు నెలలు. మూసీ అనేక వర్గాల సమస్య.. దశాబ్దాల నుంచి మూసీ కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలి. దీనిపై బీజేపీ రాజకీయం చేయొద్దు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తున్నం. సబర్మతి కోసం మీ ప్రభుత్వం వేలాది మందిని ఖాళీ చేయించలేదా? ఢిల్లీలో ప్రధాని మోదీ ఇంటి ముందు కిషన్ రెడ్డి పడుకొని మూసీ ప్రక్షాళనకు నిధులు తీసుకురావాలని సూచించారు.

# ఢిల్లీ కాలుష్యంపై కొండంత నిర్లక్ష్యం

ఏటేటా ఢిల్లీ వాయుకాలుష్యంపై ఆందోళనలు, చర్చలు తప్ప పరిష్కారాలు మాత్రం చేయడం లేదు. ఎవరు దీనికికారణం. ఎవరు దీనిని నిరోధించాలన్న చర్చచేయడం లేదు. దేశరాజధాని పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కేంద్రం కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. శాశ్వత చర్యలకు దిగడం లేదు. పదేళ్లుగా బిజెపి అధికారంలో ఉన్నా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పెరుగుతున్న జనాభా,పట్టణీకరణ, ఉపాధి కోసం ఢిల్లీపై పడడం వంటి అనేక అంశాలు కూడా కారణం అవుతున్నాయి. ఢిల్లీలో వాయు కాలుష్యానికి మూలాలు బయట ఉన్నాయని నగర ప్రభుత్వం చెబుతోంది. ఆ బయటి మూలాలు ఏంటంటే పంట వ్యర్థాలను తగులబెట్టడం అన్నది తేల్చారు. ఏటా చలికాలం రాగానే ఢిల్లీ ప్రజలువాయుకాలుష్యం ప్రకటనలతో కలత చెందుతుంటారు. నగరంలో వాయు కాలుష్యం అత్యధిక స్థాయికి చేరే సమయమిదేనని తేలింది. ఈ భయంకర పరిస్థితులుకు కారణం ఏమిటి,కారకులు కారకులు ఎవరు అన్నది సకాలంలో గుర్తించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. కానీ దీనిని నివారించే బదులు రాజకీయ నాయకులు పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్లనే కాలుష్యం వస్తుందన్న భావనలను ప్రచారం చేస్తున్నారు. ప్రతియేటా ఢిల్లీ కాలుష్యం గురించి చర్చించడం..దీపావళి ముందు పటాసులను కాల్చకుండా అడ్డుకోవడం.. పంట వ్యర్థాలను తగుటబెట్టవద్దని కొన్ని సూచనలు చేయడంతో సరిపెట్టడంతో ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టలేక పోతున్నాం. మనచేతుల్లో ఉన్న పనిని కూడా చేయలేక పోతున్నాం. కారణం కేవలం చేతకానితనం తప్ప మరోటి కాదు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ వాయు కాలుష్య సమస్యను రూపుమాపే కార్యాచరణ సాగడం లేదు. దేశరాజధాని న్యూఢిల్లీ పరిస్థితే ఇలా ఉంటే ఇక మిగతా పట్టణాల సంగతి వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యగా చూడాలి. వాయు కాలుష్యానికి వాస్తవ కారణాలు ఏమిటో గుర్తించి వాటిని నివారించేందుకు చేపట్టవలసిన చర్యలను ఆచరించడం లేదు. గత నాలుగైదేళ్లుగా అక్టోబర్,నవంబర్ మాసాల వార్తలను పరిశీలిస్తే ఇది అర్థం కాగలదు. వివిధ విభాగాల అధికారులు తప్పు తమది కాదని, ఇతరులదని తప్పించుకో జూస్తున్నారు. ఇలా చేస్తే తమపైకి నిదం రాకుండా చూసుకుంటున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన అన్నది ఏటా జరిగే తంతుగా మారింది. ఢిల్లీలో కాలుష్య నివారణకు సరైన పరిష్కారాలను అన్వేషించాలని రెండేళ్లక్రితమే ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారత రాష్ట్రాల్లో రైతులు పంటల వ్యర్థాలను పొలాల్లోనే తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతోందని, దీన్ని నివారించాలంటే పంట వ్యర్థాల కాల్చివేతపై పూర్తి నిషేధం విధించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఢిల్లీలో కాలుష్య నివారణకు పంటల వ్యర్థాల కాల్చివేతపై నిషేధం అత్యంత ప్రధానమైందని పలువురు పర్యావరణవేత్తలు కూడా



పునరుద్ఘాటించారు. ఒక్క పంట వ్యర్థాలను కాల్చకుండా చూడడ మొక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కాలుష్య నివారణకు వాస్తవ పరిష్కారాలను అన్వేషించాల్సి ఉంది. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు శాస్త్రీయంగా,చిత్తశుద్ధితో ఆలోచిం చడం లేదు. 'ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది' గతంలోనూ అప్పటి సిజెఐ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిజానికి కాలుష్యానికి కారకంగా ఉన్న సంస్థలూ వ్యవస్థలూ ఏవో మనకు స్పష్టంగా తెలుసు. ఏ రంగం ఎంతమేరకు ఈ వాయు కాలుష్యానికి కారణమవుతున్నదో కచ్చితమైన లెక్కలు ఉన్నాయి. అయితే ఈ రంగాలూ వాటి లెక్కలూ ఒక అధ్యయనానికీ, మరో అధ్యయనానికీ మారిపోతుంటాయి. ఏటేటా ఇదే తీరుగా ఉంది. నిజానికి ఒక్క పంటల కాల్చివేత వల్లనే ఇంతగా కాలుష్యం వస్తుందని అనుకుంటే పొరపాటు. వాహన కాలుష్యం, ఫ్యాక్టరీలు, డీజిల్ జెనరేటర్లు, విద్యుత్కేంద్రాలు, గృహాలలో వంట కార్యకలాపాలు, రోడ్లపై దుమ్మూ ధూళీ, భవన నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలు మొదలైనవి కూడా వాయు కాలుష్యానికి కారణం అవుతున్నాయి. వీటిపై ఎవరు కూడా గట్టిగా మాట్లాడడం లేదు. దుమ్మూ ధూళి కాలుష్య కారకం కాదుకానీ విషపూరిత మైనది. ఎందుకంటే కంబస్టన్ ఉద్గారాలతో అది మిళితమవుతుంది. ఏటా ఉద్గారాలను నివారించేందుకు చేపట్టిన చర్యలేమిటిని ప్రశ్నించుకుంటే సున్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు కాలుష్యం స్థాయి పెరుగుతుంది. గాలి విషపూరితమవుతుంది. అలాగే నగరం నుంచి తరలించిన పరిశ్రమల సంఖ్య తక్కువేమీ కాదు. అయితే అవి ఇప్పటికీ బొగ్గు తదితర ఇంధనాలతో నడుస్తున్నందున వాటి కాలుష్యం కూడా బాగానే వస్తోంది. ఢిల్లీ శివారు ప్రాంతాలలో ఉన్న ఇలాంటి పరిశ్రమలు నగరంలో వాయు కాలుష్యానికి మరింతగా కారణమవుతున్నాయి. ఎండుగడ్డిని బొగ్గుకు బదులుగా ఇంధనంగా వినియోగించుకునే సుదూర ప్రదేశాల లోని పరిశ్రమలకు రవాణా చేసే వసతులు కూడా రైతులకు లేవు. ఎండుగడ్డిని విలువైనదిగా రైతులు పరిగణిచేందుకు చేయవలసింది చాలా ఉన్నది. అందుకు ఏడాది పొడుగునా నిర్ణయాత్మక చర్యలు ఎన్నో చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కాలుష్యంపై అనవసర, అర్థరహిత చర్చలు పక్కన పెట్టి సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన పటిష్ఠ చర్యలపై సంబంధిత అధికారులూ ప్రభుత్వ విభాగాలూ ప్రైవేట్ పరిశ్రమల వారూ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప ఇది తప్పించుకోలేని సమస్య. ఏటా ఇలాంటి వాదనలు రావడం, తరవాత మర్చి పోవడమూ జరుగుతుంది. దీనికి శాశ్వత, ఖచ్చితమైన పరిష్కారం దక్కాలంటే కఠిన నిర్ణయాలు అవసరం

# బిజెపి ప్రతిష్టకు కీలకంగా రెండు రాష్ట్రాలు

**జార్ఖండ్, మహారాష్ట్రలో గెలుపు కోసం అష్టకష్టాలు**
**అతిరథ మహారథులంతా ప్రచారంలో నిమగ్నం**

**న్యూఢిల్లీ, నవంబర్ 16 :** జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా బిజెపి సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లో విజయం కోసం అతిరథ మహారథులు ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌థాన్,యోగి ఆదిత్యనాథ్ తదితరులంతా రంగంలోకి దిగారు. ఎపి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా ఎన్‌డిఎకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదే అన్న ధీమాలో బిజెపి ఉంది. నవంబర్ చివరి వారంలో పార్లమెంట్ సమావేశాలకు ముందే ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయి. జమిలి ఎన్నికల గురించి పట్టుదలగాఉన్న బిజెపికి ఈ గెలుపు అనివార్యం. ఎన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే అంతగా అనుకూలం కాలగలదు. అందుకే సర్వశక్తులు ఒడ్డుతోంది. గత పదేళ్లలో భారతీయ జనతా పార్టీ ఒక అజేయ శక్తిగా ఎదిగింది. అయినా కాంగ్రెస్ ముక్త భార్త అంతగా పనిచేయలేదు. కాంగ్రెస్ పడిలేచిన తరంగంలా దూసుకుని వస్తోంది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో విపక్ష స్థానం దక్కించుకుంది. దీంతో రాహుల్ ఛరిష్మా కొంత పెరిగింది. అయితే బిజెపి ప్రజల పరంగా ఇష్టవాత్మనిర్ణయాలు తీసుకోవడం లేదు. పెరుగుతున్న ధరలు, జిఎస్టీ, నిరుద్యోగం, ఉపాధి కల్పన, బ్యాంక్వడ్డీలు, బంగారం ధలు వంటివన్నీ ప్రజలను కుంగదీస్తున్నాయి. దీంతో బిజెపి తాను




ఎంతో చేశానని చెప్పుకున్న ప్రజలకు ఎక్కడం లేదు. అందుకే ఎన్నికల్లో ఘన విజయవాలు దక్కడం లేదు. పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో భారీ కుంభకోణాలు జరిగాయి.అవినీతి రహిత స్వచ్ఛమైన పాలన, అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బిజెపిని తిరిగి గెలిపించాలని బిజెపి నేతలు పదేపదే కోరుతున్నారు. ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయంలోనూ, రాష్టాల్లోన్రు ప్రతి రోజూ ఒకరిద్దరు చొప్పున బిజెపిలో చేరుతున్నారు. దేశమంతటా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలని పిలుపునిస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. సిద్దాంతాలను వల్లె వేసే వామపక్షాలు ఇతరుల దయాదాక్షి ణ్యాలకోసం అర్రులు చాచడంతో అవి దిగజారిపోయాయి. సీతారం ఏచూరి మరణం కూడా లెఫ్టార్టీల ఉనికికి దెబ్బ. ఈ క్రమంలో జమిలి ఎన్నికల ద్వారా బిజెపి తన పట్టును నిలుపుకోవాలని చూస్తోంది. ఇప్పటికే జమిలిపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నివేదిక సమర్పించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై అటోఇటో తేలనుంది. మరోవైపు బిజెపికి వ్యతిరేకంగా ఇండియాకూటమి కూడా గట్టిగానే ప్రచారం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఇక్కడి వనరులను బడా కార్పొరేట్లు దోపిడి చేస్తారని ఇండియా కూటమినేతలు అన్నారు. కాబట్టి బిజెపి అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తీరాలని, కాషాయ నేతల చొరబాటును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ వస్తున్న కూటమని గెలిపించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన కాకుండా బిజెపి మతతత్వ అజెండాతో ప్రచారం దట్టిస్తోందని, ఆదివాసీలకు, ఇతర సామాజిక తరగతుల ప్రజలకు మధ్య చిచ్చురాజేసి జార్ఖండ్‌లో కాషాయ పార్టీ లబ్ది పొందాలని కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. ప్రజలందరికీ విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై రాజకీయ నేతలు దృష్టి సారించేలా ప్రజలు డిమాండ్ చేయాలని, అలాంటి ప్రజా సమస్యలపై చర్చ జరగాలని అన్నారు.

# నేతకానిలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**రాష్ట్ర నాయకుల పిలుపు**

**వారధి న్యూస్, ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో నేతకాని కుల గ్రామ సభ జరిగింది. అధ్యక్షత వహించిన గాందేర్ల వెంకన్న నేతకాని జాతి ఐక్యతతో ఉమ్మడి పోరాటాలకు పిలుపునిచ్చారు. టీఎన్ఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కావేరి చిన్నికృష్ణ, ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్యలు నేతకాని కులాన్ని ఎస్సీ "ఏ" కేటగిరిలో చేర్చాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కుల అభివృద్ధి కోసం ఉద్యమాలు చేస్తామని, జనాభా ప్రాతిపదికన నామినేటెడ్ పదవులు కల్పించాల్సిన అవసరాన్ని చెప్పారు. ఇంకా పోడు భూములకు హక్కు పత్రాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని పట్టుబట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నేతలు పాల్గొని కుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా కమిటీ సమావేశం

**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి:** ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, డీ, ఎఫ్, సి, ఆర్, ఎం వర్గాల అభివృద్ధి కోసం 5 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందుంచుతున్నట్లు తెలిపారు. వాటిలో ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అందరికీ అందించాలన్న డిమాండ్లు ప్రధానమైనవని వెల్లడించారు. ఈ డిమాండ్లను నవంబర్ 18న జిల్లా కలెక్టర్‌కు, 19, 20 తేదీల్లో మండలాల తహసిల్దార్ కార్యాలయాల్లో రిప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు ములుగు జిల్లా కన్వీనర్ తరుణ్ మహారాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



# పండించిన పంటను పంపించేదెలా..

- కొత్త ప్రభుత్వమొచ్చింది.. ఇక కొరతలే లేవన్నారు
- కొనుగోలు కేంద్రాల ఆలస్యంతో రైతన్నల అవస్థలు
- సకాలంలో ధాన్యం తరలించకపోవడంతో రోడ్డెకుతున్న అన్నదాతలు

**వారధిన్యూస్, పాపన్నపేట:** రెక్కలు ముక్కలు చేసి పండించిన పంటను విక్రయించేందుకు నానా కష్టాలు పడుతున్నారు రైతన్నలు. గత నెలలో ప్రారంభమైన కొనుగోలు కేంద్రాలు ఇప్పటికీ నత్తనడకనే కోనసాగుతున్నాయి. వారానికి ఒకటి, రెండు లారీల కంటే ఎక్కువ ధాన్యం సేకరించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతు రోజుల తరబడి ధాన్యం కుప్పల వద్దనే పడికాపులు కాస్తున్నారు. పండించిన పంటను ప్రభుత్వం సకాలంలో సేకరించకపోవడంతో రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడుతోంది. బ్యాంకు గ్యారెంటీ నిబంధన, డిఫాల్టర్లకు ధాన్యం ఇవ్వకపోవడం ఒక కారణమైతే వెళ్లిన ధాన్యంలో మోతాదుకు మించి తేమ శాతం ఎక్కువగా ఉందన్న నెపంతో రైస్ మిల్లర్స్ ధాన్యాన్ని తీసుకోవడాన్ని తిరస్కరించడంతో రోజుల తరబడి లారీలు రైస్ మిల్లుల వద్దే బారులు తీరుతున్నారు. ఇదిలా ఉండగా.. సర్కారు



ఏర్పాటు చేసిన ఐ కే పి సెంటర్లలో ధాన్యం వారాల తరబడి ఉండటం తో ప్రైవేట్ వ్యక్తులు దర్జాగా దందాను కొనసాగిస్తున్నారు. సెంటర్లలో పని చెయ్యవలసిన హమాలీ వ్యక్తులను ప్రైవేటు వ్యాపారం చేసే వారికి కూలీలుగా పంపిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర కంటే తక్కువ ధరకే ధాన్యాన్ని కొంటున్నారు. సెంటర్లో తన సీరియల్ ఎప్పుడొస్తుందో.. తాను పండించిన ధాన్యం ఎప్పుడు రైస్ మిల్ కు వెళ్తుందో అర్థం కాక రైతులు దిక్కు తోచని స్థితిలో ప్రైవేట్ వ్యాపారులకు మద్దతు ధరకంటే తక్కువకే విక్రయిస్తున్నారు.

# కుమార్తెను నరబలి ఇచ్చిన తల్లి

**ఝార్ఖండ్ :** ఝార్ఖండ్‌లో ఓ కన్నతల్లి తన ఏడాదిన్నర కుమార్తెను నరబలి ఇచ్చింది. ఈ కేసులో పోలీసులు నిందితురాలిని అరెస్టు చేసి జైలుకు పంపారు. పలామూ జిల్లా ఖరద్ గ్రామానికి చెందిన అరుణ్‌రామ్, గీతాదేవి దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. సంతోషంగా సాగిపోతున్న వీరి సంసారంలో బుధవారం కల్లోలం రేపింది. ఆ రోజు.. గీతాదేవి జాప్లాకు (హుస్సేనాబాద్) వెళ్లొస్తానని ఇంట్లో చెప్పి తన చిన్నకుమార్తెతో కలిసి వెళ్లింది. అర్ధరాత్రి దాటినా వీరు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు వెదుకులాట ప్రారంభించారు. గురువారం వేకువజామున 2.00 గంటలకు గీతాదేవి గ్రామానికి తిరిగి వచ్చింది. ఆరోజు గీతాదేవి భర్త అరుణ్‌రామ్ ఇంట్లో లేడు. పాప ఏదని గీతాదేవిని అత్త నిలదీసింది. ఆమె తీరుతో అనుమానం వచ్చి గ్రామస్థులు హుస్సేనాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. విచారణ ప్రారంభించిన పోలీసులు గ్రామానికి 3 కిలోమీటర్ల దూరంలోని అటవీప్రాంతంలో బాలిక మృతదేహాన్ని కనుగొన్నారు. శరీరం ఛిద్రమై ఛాతీపై పెద్ద కత్తిగాట్లు ఉన్నాయి. సమీపంలో కాలిన దుస్తులు, గాజులు, కుంకుమ కనిపించాయి. తాను తాంత్రికవిద్యను నేర్చుకొన్నట్లు గీతాదేవి పోలీసులకు తెలిపింది. కుమార్తెను హత్య చేశానని, అలా వదిలేస్తే మర్నాడు మళ్లీ తానే మంత్రశక్తులతో బతికించేదాన్నని చెప్పుకొచ్చింది.

# శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు

**హైదరాబాద్, నవంబర్ 16 :** శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

# కశ్మీర్‌లో కురుస్తున్న మంచు

**శ్రీనగర్,నవంబర్ 16 :** జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మంచు కురుస్తున్నది. కుప్వారా జిల్లాలోని మాచిల్ సెక్టార్‌లో, బందిపొరా జిల్లా లోని అప్పర్ రీచెస్‌లో, గురెజ్, తులైల్, కంజల్వాన్‌లలోని సరిహద్దు ఏరియాల్లో భారీగా మంచు కురుస్తున్నది. దాంతో కశ్మీర్ అందాలు మరింత రెట్టింపయ్యాయి. లోయలు, కొండలపైన తెల్లటి మంచు కురుస్తున్నది. చల్లని మంచు తెంపరులు కురుస్తూ పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. బందిపొరా జిల్లాలోని పలు ప్రాంతాల్లో తెల్లటి మంచు దుప్పటి కప్పుకోవడంతో కశ్మీర్ అందాలు రెట్టింపయ్యాయి. కశ్మీర్ అందాలకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు..

# యాదగిరిగుట్టలో కార్తీక శోభ

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**యాదగిరిగుట్ట, నవంబర్ 16 :** కార్తీక శనివారం పురస్కరించుకుని యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయం, అనుబంధ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ సాగుతున్నది. ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. ఆలయ తిరువీధులు, ముఖ మండపం, క్యూ కాంప్లెక్, క్యూ లైన్లు భక్తులతో నిండి పోయాయి. కార్తీకమాసం సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు సాగుతున్నాయి. శివాలయంలో శివుడికి దీపారాధన, ప్రత్యేక పూజలు చేశారు. కొండ కింద వ్రత మండపంలో సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం నిర్వహించిన అర్చకులు సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హోమం చేశారు. స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలతో అలంకరించి గజవాహన సేవ చేశారు. అనంతరం తూర్పుకు అభిష్టంగా స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి నిత్య తిరుకల్యాణోత్సవం సాగుతున్నది.



# ఇసుక కమిటీలతో సమావేశం

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** జిల్లాలో ప్రభుత్వ పనులకు ఇంటి నిర్మాణం అవసరాలకు ఇసుక రీచ్ లను గుర్తించి జిల్లా స్థాయి ఇసుక కమిటీ కి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఇరిగేషన్, రెవెన్యూ, భూగర్భ జల వనరుల శాఖ, మైన్స్ శాఖ అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ అవసరాలకు, మన ఇసుక వాహనం ఆన్ లైన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇసుక లభ్యత కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక అక్రమ మైనింగ్,రవాణా కట్టడికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్, జడ్చర్ల పట్టణం లో ప్రజలు ఇండ్లు నిర్మాణం కు ఇసుక లభ్యత లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వర్షాలు ఆగిపోవడం తో నిర్మాణాలు జరుగుతున్నాయని,మే వరకు నిర్మాణాలు జరుగ నున్నందున అధికారులు ప్రణాళిక ప్రకారం ఇసుక రీచ్ లను గుర్తించి సంబంధిత అధికారులు సామాన్య ప్రజలకు ఇసుక లభ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. పట్టదార్ లు దరఖాస్తు చేసుకున్న వాటికి ఇసుక రీచ్ కు అనుమతులు త్వరగా మంజూరు చేయాలని అన్నారు..ప్రభుత్వ ఆదాయం కు గండి పడకుండా అక్రమ ఇసుక మైనింగ్ రవాణా పై కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో గనుల శాఖా సహాయ సంచాలకులు సంజయ్, భూగర్భ జల వనరుల శాఖ డి.డి. రమాదేవి, టి.జి.ఎం.డి.సి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ రంగా రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సన్న వడ్లకు ఎమ్మెస్పీకి అదనంగా క్వింటాకు

# రూ.500 బోనస్ వస్తుంది

- **జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** రైతుల అధైర్య పడాల్సిన అవసరం లేదు, రైతుల ఖాతాల్లోనే నేరుగా 48 గంటల్లో డబ్బులు జమ. మంగనూరు, లట్టుపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ . నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరుగుతుందని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ వస్తుందని, రైతులు ఎవరు కూడా ఈ విషయంలో అధైర్య పడాల్సిన అవసరం లేదని, కొనుగోలు జరిపిన 48 గంటల్లోపే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రైతులకు స్పష్టం చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు లట్టుపల్లి గ్రామాల్లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వారి ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి తేమశాతం వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలను కలెక్టర్ తెలుసుకున్నారు. రైతులకు ఏమన్నా సమస్యలు ఉంటే తనకు చెప్పాలని,వెంటనే వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి రైతులు ఎవరు కూడా మోసపోవద్దని సూచించారు. రైతులు తమకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.



కొనుగోలు జరిపిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరేలా చర్యలు చేపట్టాలని, ముందస్తుగానే గన్ని బ్యాగులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వాతావరణం లో మార్పులు సంభవిస్తే వెంటనే సంబంధిత అధికారులకు వాళ్ళ సూచనలు సలహాలు అందిస్తామని, అందుకు అనుగుణంగా రైతులు జాగ్రత్తగా తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు రైతులకు వివరించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, ఐకేపీ ఏపీఎం రజిత, సిసి కళావతి, మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.



# 50 కుటుంబాలు సిపిఐలో చేరిక

- **పార్టీ విస్తరణకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి**
- **గ్రామగ్రామాన వందేళ్ల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి**
- **సభ్యత్వం చేర్పింపు సకాలంలో పూర్తి చేయాలి**
- **గ్రామాల అభివృద్ధికి హామీకి కట్టుబడి పనిచేస్తున్నా**
- **కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాబీర్ పాషా**

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల, మైలారం ఏజెన్సీ గ్రామాల నుంచి 50 కుటుంబాలవారు శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువాకప్పిన అనంతరం పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గట్టుమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని మారుమూల ఏజెన్సీ పల్లెలు సిపిఐ పక్షమేనని, అనాదిగా ఏజెన్సీ గిరిజన ప్రజలకు, గిరిజనేతర పేదలకు సిపిఐ అండగా నిలిచి వారి దైనందిన జీవితంలో భాగస్వామ్యమైందని అన్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆదుకున్నామని ప్రజల్లో మమేకమై సేవలందించిన ఫలితంగానే ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని ఎన్నికల సమయంలో వచ్చి వెళ్లే రాజకీయపార్టీల నాయకులను ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ పునరుద్ధరణ చేర్పింపు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని నియోజకవర్గ పరిధిలో సకాలంలో పూర్తి చేసి జిల్లా కేంద్రానికి అందించాలని సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రతి గ్రామంలో బస్తీల్లో వసంతోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి నిర్విరామంగా శ్రమిస్తున్నానను, అనతికాలంలోనే సమస్యలు లేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు. అర్జున్, మేడ్ హనుమంతు, గులాం అజ్జు, గంగారావు సురేష్, బాండ కృష్ణ, బాడిశ రవి తదితరుల నేతృత్వంలో 50 కుటుంబాల వారు సిపిఐలో చేరారు.

కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, కుంజా రాంబాబు, జోగా రాంబాబు,కారం జనార్ధన్, దేవరగట్ల రాంబాబు, దేరంగుల సత్యం, చక్రపాణి, శ్రీరాంరెడ్డి, కంటెం రాజశేఖర్, కోడి లింగయ్య, వంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -3 పరీక్ష కు పటిష్ట బందోబస్తు

- **జిల్లా అదనపు ఎస్పీ భీమ్ రావులి**
- **పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ ( 144 సెక్షన్) అమలు**
- **అభ్యర్థుల సందేహాలను నివృతం చేయడానికి మూడు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు**
- **220 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు**

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్- 3 పరీక్షల సందర్భంగా పరీక్ష జరిగే కేంద్రాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు ఎస్పీ భీమ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో గల దేవిశ్రీ గార్డెన్ లో నందు సిబ్బందికి చేయవలసిన విధులపై మార్గ నిర్దేశం పై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య గ్రూప్ -3 పరీక్షను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయడానికి జిల్లా కేంద్రంలో మూడు హెల్ప్ డెస్క్ లు కొత్త బస్టాండ్,పాత బస్టాండ్, చిన్న కెనాల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా అభ్యర్థులు సెంటర్ ల యొక్క వివరాలు,ఆలస్యమైన అభ్యర్థులను సెంటర్లకు చేర్చడానికి వీలుగా ప్రతి హెల్ప్ డెస్క్ దగ్గర రెండు వాహనాలు సిద్ధంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 34 కేంద్రాల నందు 10,656 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యాలా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఏర్పాటు చేసిన రూట్లలో సీఐ స్థాయి అధికారి ఇంచార్జి గా ఉంటూ, ఎస్ఐ స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంల వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. మహిళ అభ్యర్థులకు ప్రత్యేకంగా మహిళా సిబ్బంది ద్వారా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ద్వారా బందోబస్తు చర్యలను చేపడుతున్నట్లు తెలియజేశారు. ఎలాంటి అత్యవసరం సమయంలోనైనా అభ్యర్థులు డయల్- 100 ద్వారా పోలీసు యంత్రాంగం సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. పరీక్షా పత్రాల మరియు జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు సూచించబడిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ముందే చేరుకునేలా ఉండాలని, పరీక్షా కేంద్రంలో విధుల నిర్వర్తించే ప్రతి ఒక్క వ్యక్తి కచ్చితంగా గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని లేని వారిని లోనికి అనుమతించడం జరిగినదని తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతము 163 బిఎన్ఎస్- ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు గూమికూడి ఉండకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రం 500 మీటర్ల దూరం వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను సెల్ ఫోన్ లను, చేతి గడియారాలను, క్యాలిక్యులేటర్లను అనుమతించడం జరగదని అభ్యర్థులు గమనించి ముందు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు రవీంద్ర కుమార్, రఘు చందర్, రాములు, సి.ఐలు, ఎస్సైలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# హామీలన్ని వెంటనే అమలు చేయాలి

- **సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం బ్రాంచ్ నాయకులు భూక్యా రమేష్**

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తామని డైరెక్టర్ పా ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం బ్రాంచ్ నాయకులు భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు డిసెంబర్ 9 లోపు పెంచకంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని చెప్పి సంవత్సర కాలం పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం కూడా కార్మికుల శ్రమను గౌరవించకుండా వేతనాలు పెంచకుండా ఈఎస్ఐ అమలు చేయకుండా ఏడవ తేదీలోపు జీతాలు ఇవ్వకుండా కార్మికుల కడుపులు కొడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పనిచేస్తున్న పని స్వభావాన్ని బట్టి నైపుణ్యం కలిగిన పనులు ఎలక్ట్రిషన్ సివిల్ వర్క్ లో బెల్ట్ క్లీనింగ్ డ్రైవింగ్ వంటి అనేక పనులు నైపుణ్యం కలిగి ఉన్నప్పటికీ వేతనాలు అన్ స్కల్డ్ ఇస్తున్నారని వారందరికీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రకాలుగా సింగరేణి యాజమాన్యానికి అభివృద్ధికి పాటుపడుతున్న తమ నైపుణ్యంతోనే పనిచేస్తున్న కార్మికులకి హైస్కిల్డ్ వేతనాలు చెల్లించకుండా స్కిల్ వేతనాలతోని సరిపుచ్చుతూ శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారంలో రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకి అనేక హామీలు ఇచ్చిందని ఈఎస్ఐ అమలు చేస్తామని సింగరేణి హాస్పిటల్ లో కుటుంబ సభ్యులందరికీ వైద్యం అందిస్తామని ఏడవ తారీఖు లోపే వేతనాలు చెల్లిస్తామని కనీస వేతనాలు అమలు చేస్తామని తదితర హామీలు ఇచ్చిన ప్రభుత్వం సంవత్సర కాలం గడు- స్తున్న ఒక్క సమస్య కూడా పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని భూక్యా రమేష్ అన్నారు. కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని దశల వారీగా ఆందోళన నిరంతరం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 9న జరిగిన హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా అనంతరం డైరెక్టర్ పా తో చర్చలు జరిపామని ఈ చర్చల సారాంశాన్ని సమస్యల పరిష్కారం కోసం తక్షణమే హామీలు పరిష్కారం చేస్తామని డైరెక్టర్ పా జి. వెంకటేశ్వర రెడ్డి హామీ హామీ ఇచ్చారని తెలిపారు. డైరెక్టర్ తోపాటు జీఎం పర్సనల్ కవితా నాయుడు వెల్ఫేర్ సెక్షన్ ఉన్నతాధికారులు కూడా పాల్గొని సిఐటియు నాయకత్వం విన్నవించిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తక్షణమే హామీలు అమలు చేయాలని సింగరేణి ఉన్నతాధికారులకు కోరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు శ్యాం కుమార్ నందిపాటి రమేష్ గుగులోత్ సత్రం ప్రభాకర్ భాస్కర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**యూత్ కాంగ్రెస్ నాయకులు తులసిరాజు**

**వారధి న్యూస్ ఆత్మకూరు :** ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో పాపయ్య శెట్టి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు . ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన ప్రఘాడ సంతాపాన్ని తెలియజేస్తూ ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నిస్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని దీని ద్వారా ప్రభుత్వ సంక్షేమాలు అందించడానికి ఎంతో ఉపయోగపడతాయి కావున ఇట్టి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్, మహేష్ ,సోమాజి ,గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలను ప్రోత్సహిస్తాం : ఎంపీ డికే అరుణ

**వారధి న్యూస్ ఆత్మకూరు. :** భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మహాశనివారం ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా దేశాయి పద్మజా రెడ్డి గారు రెండెకరాల విలువైన స్థలాన్ని ఇవ్వడం పట్ల ఆమె అభినందించారు. క్రీడా ప్రాంగానికి ప్రహరీ గోడ కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుండి రూపాయలు 10 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా క్రీడలను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. అలాగే మూలమల్ల రహదారి నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తోందని మోడీ గారిని ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న కుల గణన జన గణన ప్రజలను మభ్య పెట్టేందుకే అని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదివరకు ఇచ్చిన హామీలు ఏమైనవని ప్రశ్నించారు. మహిళలకు 2500 ఇవ్వలేదని ,4000 పింఛన్ ఇవ్వలేదని, రైతు భరోసా పథకం ఏమైందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రభుత్వ నడిపిస్తుందని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీహఆత్మకూరు రూరల్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి వనపర్తి జిల్లా కార్యదర్శి మరాఠీ అశోక్ కుమార్ జీ బీజేపీ నాయకులు వల్లభదాస్ అనిల్ గౌడ్ అమరచింత పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ బీజేపీ నాయకులు మేర్వ రాజు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- 36 కేంద్రాలలో 20 వేల 656 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** జిల్లాలో ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ బి .సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కో-ఆర్డినేటర్లకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.గ్రూప్ 3 పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని అన్నారు.పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కో-ఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖాధికారులు, రూట్ అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్మెంట్, నిబంధనల మేరకు చేయాలని అన్నారు. కిటికీలు, కాంపౌండ్ వాల్ ల వద్ద ఎటువంటి తప్పులు జరగకుండా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ఫ్రిస్కింగ్ సిబ్బందినీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు.మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. గది నెంబర్, త్రాగునీరు,టాయిలెట్లు, పరీక్ష హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని తెలిపారు.జగిత్యాల జిల్లాలో మొత్తం 10 వేలా 656 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, వీరి కోసం 34 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని,పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని,దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ వస్తువులు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్



వేసుకోవద్దని అన్నారు.బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని,బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు.ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని,నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని అన్నారు.



## బీసీల అభివృద్ధికి పాటుపడాలి

- జిల్లా కమిటీలను నియమించి నియామక పత్రాలను అందజేసిన
- బీసీ మహాసభ అధ్యక్షులు మెట్టుగాడి శ్రీనివాస్

**వారధి న్యూస్, షాద్ నగర్ :** బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుగాడి శ్రీనివాస్ సూచించారు. తెలంగాణ బీసీ మహాసభ విస్తృత నిర్మాణ భాగంగా షాద్ నగర్ పట్టణంలోని బీసీ మహాసభ కమిటీని నియమించారు. రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ అధ్యక్షులు క్యూసెట్ శ్రీనివాస్ ను నియమించి నియమాక పత్రాన్ని అందజేశారు. ఉప అధ్యక్షులుగా కే గోపాల్, ప్రధాన కార్యదర్శిగా కోడిచెర్ల యాదయ్య, కార్యదర్శిగా జమాల్పూర్ ఝాన్సిలాల్, కోశాధికారిగా వడ్ల వెంకట చారిని ఎన్నుకున్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా యువత విభాగంగా అధ్యక్షులుగా శ్రీధర్ వర్మ, ఉపాధ్యక్షులుగా మంగ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా సంపంగి శ్రీశైలం, కార్యదర్శిగా మహేష్ గౌడ్, కోశాధికారిగా శ్రీనివాసచారి లను ఎన్నుకున్నారు. ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా గంగాపురం సురేష్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పి లలితను, జిల్లా ప్రచార ఇంచార్జ్ క్యాత మోని మల్లేష్ ను నియమించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... బీసీల అభివృద్ధికి కృషి చేయాలని , క్షేత్రస్థాయి అధికారులను గౌరవిస్తూ నియమ నిబంధనలు పాటిస్తూ తమ విధులను సమగ్రంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికైన సభ్యులు తమపై విశ్వాసంతో ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు క్షేత్రస్థాయి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి నాయకుడు మేకల సారంగపాణి

- చిలకలగూడ గ్రౌండ్ లో సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ ఉత్సవాలు

**వారధి న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో యాదవ్ లు సదర్ ఉత్సవాలు అతి ఉత్సాహంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా చిలకలగూడ జిహెచ్ఎంసి గ్రౌండ్లో శనివారం సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సాహాలు ఘనంగా నిర్వహించారు. రాజకీయాలకతీతంగా ఈ సదర్ ఉత్సాహాలలో ప్రతి ఒక్కరు పాల్గొని దున్నరాజుల విన్యాసాలను ఆనందంగా తిలకించారు. దున్నరాజుల విన్యాసాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ సదరు



ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించిన సత్య నారాయణ యాదవ్ ను ప్రతి ఒక్కరు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కంట్రెస్టేడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, అంబాల రాజేశ్వరరావు, కార్పొరేటర్లు సామల హేమ,రసూరి సునీత, మాజీ కార్పొరేటర్ ఎమ్మార్ శ్రీనివాస్, బండారు లత, అజీజ్,కేపీ యాదవ్, నాగేందర్ ముదిరాజ్, శేఖర్, రవి, ఈ ఎల్ ప్రతాప్ కుమార్,అజయ్ నాయుడు, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, నందు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుల లైసెన్స్‌లు రద్దు

- నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే ఇక సీజ్.
- ఆటో,టాక్సీ డ్రైవర్లకు అవగాహన సదస్సు.
- పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహనా సదస్సు.
- హాజరైన ఏసీపీ,ట్రాఫిక్ సీఐ,పట్టణ సీఐ,ఆర్టీవో,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్.

**వారధి న్యూస్, షాద్ నగర్ :** నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని డివిజన్ ఏసీపీ రంగస్వామి సూచించారు.శనివారం స్థానిక పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ హాల్లో ఆటో,టాక్సీ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్,మోటార్ వాహనాల నూతన చట్టాలపై పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏసీపీ రంగస్వామి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ.రంగస్వామి మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ ధరించాలని, వాహన కండీషన్ రోజు పరిశీలించుకోవాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని, అలా తీసుకువెళ్తే చట్టపరంగా భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.ఆటో డ్రైవర్లు తమ ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా నిబంధనలు పాటించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. వాహనదారుల రక్షణే తమ ధ్యేయంగా అవగాహన సదస్సులను కొనసాగిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు . తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు.లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాలన్నారు.రాత్రి, పగలు ప్రజలకు సేవలు అందిస్తున్న ఆటో డ్రైవర్లు అభినంద నీయులన్నారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను తోలి అభివృద్ధి బాటలు వేసుకోవాలన్నారు.ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు.నూతన చట్టాలపై అవగాహన ఉండాలని తెలియజేశారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ తమ గమ్య స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,ఆర్టీవో.వాసు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,ఎస్సైలు,ఇతర పోలీస్ సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత్ పశుదాన్ యాప్ లో పశువు గణన

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూల్ మండలం ఉయ్యాలవాడ మున్సిపాలిటీ లో పశు వైద్యులు పశు గణన చేపట్టారు. భారత్ పషుధాన్ అనే ఆప్ లో రైతుల వివరములు, పశువులు, గొర్రెలు, మేకలు, కుక్కలు, కోళ్ళు మొదలగునవి ఆన్లైన్ ద్వారా నమోదు చేయడం జరిగిందని వైద్యులు తెలిపారు.

రైతులు తమ వివరాలు, మరియు తమ పశువుల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పన, డాక్టర్ సంతోష్, వి ఏ అరుణ్, వి ఏ సన, ఓ ఎస్ సతీష్ పాల్గోన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించండి

- విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రధాన ఉపాధ్యాయులకు వినతి పత్రం అందజేత.
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షులు శ్రీకాంత్

**వారధి న్యూస్, షాద్ నగర్ :** మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ షాద్ నగర్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం



పథకంలో నాణ్యత లోపిస్తున్నదని, ప్రస్తుత నిధులు తగినంతగా లేవని ఆరోపించారు. ఒక విద్యార్థికి కేవలం ₹ 9.95 మాత్రమే కేటాయించడం వల్ల నాణ్యమైన ఆహారాన్ని అందించడం కష్టమైందన్నారు. నిత్యావసరాల ధరలు పెరిగిన నేపథ్యంలో, ఈ నిధులు పెంచాల్సిన అవసరం ఉందని తేల్చిచెప్పారు. నిధులను తక్షణమే పెంచి, విద్యార్థులకు ఆరోగ్యకరమైన మరియు నాణ్యమైన భోజనం అందించాలి,ప్రభుత్వంపై దృష్టి మరల్చేందుకు అవసరమైతే ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుమయిర్, శివ శంకర్, అస్మాన్, షైబాజ్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.



## కొత్తగూడెం కోర్టులో నూతన జనరేటర్

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** నిరంతర విద్యుత్ సదుపాయం కొరకు కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో నూతన ఏర్పాటుచేసిన జనరేటర్ ను శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బత్తుల రామారావు, ఏ.చుచరిత, బార్ అధ్యక్షుడు లక్కినేని, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తం రావు, పోసాని రాధా కిష్ణ మూర్తి, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది మోహన్ దాస్, జె.కిరణ్, ఎన్.మల్లికార్జున్, రామిశెట్టి రమేష్, ఎస్.రామకృష్ణ, ప్రమీల, మీనా కుమారి, యదా రమణ, లగడపాటి సురేష్, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంత్య క్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** జడ్చర్ల నియోజక వర్గం రాజాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన వడ్డే వెంకమ్మ 60 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి అంతక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం. మాజీ ఉపసర్పంచ్ నారాయణరెడ్డి. లక్ష్మణ్ డీలర్ చెన్నారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ అల్వాల శ్రీశైలం. అల్వాల మల్లయ్య. ఆవా రాములు. దండు రంగయ్య. పల్లె శ్రీశైలం. రాసముల్ల రాములు. ఎడ్ల బాలస్వామి. పిప్పళ్ళ శ్రీశైలం గౌడ్. మోటే



తిరుపతయ్య. వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఇంటింటి కుటుంబ సర్వే

**వారధి న్యూస్ బిఆత్మకూర్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ పట్టణంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కుటుంబ సర్వే జోరుగా కొనసాగుతుంది. శనివారం మున్సిపాలిటీలో 52% సర్వే పూర్తి అయినట్లు మునిసిపల్ సిబ్బంది తెలిపారు. సర్వేలో ముఖ్యంగా కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ కార్డు నెంబర్లు, భూమి వివరాలు, ఇంటి వివరాలు మొదలుగుణవి తెలుసుకొని నమోదు చేసుకుంటున్నారు. ఐదో వార్డ్ లో జరిగిన కార్యక్రమంలో సిఆర్పి సౌమ్య మున్సిపల్ వార్డు ఆఫీసర్ భూపాల్, మున్సిపల్ సిబ్బంది సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్



## ఉత్తమ విద్య బోధన కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలి

- నాణ్యమైన పోషకాహారం
- అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాణ్యమైన పోషకాహారం, ఉత్తమ విద్యా బోధన క్రమశిక్షణకు ప్రతిరూపాలుగా జిల్లాలోని అంగన్వాడి సెంటర్లను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం బిజినపల్లి లోని 5వ అంగన్ వాడి కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ అంగని వాడి కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు, భోజన నమోదు లు, టైం టేబుల్, భోజన మెనూ, ఫుడ్, స్టాక్, అంతేకాకుండా అంగన్ వాడి లో ఇచ్చే గుడ్డు నాణ్యతలను స్వయంగా పరిశీలించారు,మరియు ప్రి స్కూల్ పిల్లల హాజరును కలెక్టర్ పరిశీలించారు.

అంతే కాకుండా అంగనీ వాడి కేంద్రములో ఉన్న పిల్లల,ఎత్తుల,బరువులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ నివేదికల గురించి సిడిపిఓతో అడిగి తెలుసుకున్నారు. సిడిపివోలు అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షణా చేపట్టి ప్రి స్కూల్ పిల్లల విద్య, పెరుగుదల పర్యవేక్షణ చేపట్టి , ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. నాణ్యమైన గుడ్లను సరఫరా అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడికి వచ్చే విద్యార్థులకు రైమ్స్ తో పాటు బొమ్మలతో గుర్తింపు పదాల గుర్తింపు లను పరిచయం చేయించాలని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ కు సూచించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, బిజినపల్లి సిడిపిఓ సంగీత, అంగన్వాడి సూపర్వైజర్ మల్లీశ్వరి, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.



## జగిత్యాల ప్రజలు రైతుబజార్ ను సద్వినియోగం చేసుకోవాలి

- పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** రైతులు పండించిన కూరగాయలు నేరుగా రైతుబజార్ లో అమ్ముకోవాలని రైతు బజార్ ను రైతులు పంట ఉత్పత్తి దారులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్ ను మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ , మున్సిపల్ కమిషనర్ చిరంజీవి అధికారుయాతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండిచిన పంట ఉత్పత్తులు నేరుగా రైతుబజార్ కు తెచ్చుకొని విక్రయించుకోవాలని సూచించారు. రైతు బజార్ వద్ద రోడ్డుపై కూరగాయలు విక్రయించ వద్దని సూచించారు. ప్రజలకు తక్కువ ధరలో కూరగాయలు అందించడానికి రైతు బజార్లు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. రైతు బజార్ వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించామన్నారు. రహదారిపై ఆక్రమణలు, ఆటంకాలు తొలగించామని అన్నారు.

## ఈ నెల 18న డెడికేటెడ్ బి.సి కమిషన్ జిల్లాకు రాక

- దామాషా పేర్కొనే విషయంపై కలెక్టరేట్‌లో ప్రజాభిప్రాయ సేకరణ

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** స్థానిక సంస్థల వారీగా కల్పించే అవసరమైన రిజర్వేషన్ల దామాషా పేర్కొనే విషయంపై ఈ నెల 18 న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరం లో డెడికేటెడ్ బి.సి కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు నిర్వ హించే ఈ కార్యక్రమానికి డెడికేటెడ్ బి.సి కమిషన్ చైర్మన్ బుసాని వెంకటేశ్వ రరావు, కార్యదర్శి బి. సైదులు హాజర వుతున్నట్లు చెప్పారు. ఆయా కులాల స్థితిగతులపై డెడికేటెడ్ బి.సి. కమిషన్ కు అభిప్రాయాలు వ్యక్తం చేయవచ్చ న్నారు. స్థానిక సంస్థలకు అవసర మైన రిజర్వేషన్లను దామాషా ప్రకారం కల్పించేందుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీలు,బి.సి.సంఘాలు,ప్రజలు, సలహాలు, అభ్యర్థనలు, ఆక్షేపణలను కమిషన్ కు సమాచారం, మెటీరియల్, సాక్ష్యా లతో సమర్పించవచ్చని కలెక్టర్ ఈ ప్రకటన లో తెలిపారు.

## గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాల్లో హాజరు కానున్న 13,478 మంది అభ్యర్థులు



**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** ఈ నెల 17 18 తేదీలలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగునున్న గ్రూప్-3 కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. కొత్తగూడెంలోని 26 పరీక్ష కేంద్రాలు పాల్వంచలోని 13 పరీక్షా కేంద్రాలు మొత్తం 39 కేంద్రాల వద్ద సుమారుగా 350 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఈ నెల 17న ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 గంటలకు పరీక్ష జరగనుంది. మరలా సోమవారం 18న ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు పరీక్షా సమయాన్ని నిర్ణయించారు. జిల్లా వ్యాప్తంగా 13,478 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. పరీక్ష రాయడానికి పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఉదయం 9.30 గంటలు లోపు మధ్యాహ్నం అయితే 14.30 గంటల లోపు హాజరుకావాలి. తెలుపబడిన సమయాలకు పరీక్షా కేంద్రాల మెయిన్ గేట్లను మూసివేయడం జరుగుతుంది. అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి తీసుకుని రాకూడదు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. మంటను ప్రేరేపించే వస్తువులను గాని ఇంకు బాటిల్స్ అనుమతి లేని యే ఇతర వస్తువులను తమ వెంట తీసుకురాకూడదు. మాల్ ప్రాక్టీస్ నకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి నియమ నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రూప్-3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి అపోహలకు ఆందోళనకు గురికాకుండా పరీక్షకు హాజరుకావాలని కోరారు. గ్రూప్ - 3 పరీక్షా కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే అధికారులు సిబ్బందికి కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ లు సమావేశం ఏర్పాటు చేసి బ్రీఫింగ్ చేయడం జరిగింది.

## గ్రామ గ్రామాన టిడిపి సభ్యత్వ నమోదు

- నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదగౌడ్



**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** గ్రామ గ్రామాన 2024-26 లో సభ్యత్వ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదగౌడ్ జగిత్యాలతెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు.శనివారం జగిత్యాల నియోజకవర్గం పార్లమెంట్ అడహక్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం సభ్యత్వ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్టు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ, పార్టీ మీద అభిమానంతో ఇప్పటికీ కరుడుగట్టిన కార్యకర్తలుగా ముందుకు వచ్చి జెండా ఆవిష్కరణ చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్దే తప్ప తెలంగాణలో నేటికీ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేవని విమర్శించారు.నేడు ఐటిని డెవలప్ చేసి, ప్రపంచ నలుమూలలకు తెలుగు వారి కీర్తిని తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీదే నని అన్నారు.కార్యకర్తలకు అండగా గతంలో రెండు లక్షల ప్రమాద బీమా ఉండే దానిని ఇప్పుడు రూ. 5 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు.కార్యకర్తలు మరణిస్తే ఖర్చులకు పదివేల రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం సోమనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా అక్కినపల్లి కాశీనాథం , బొల్లం సతీశ్ , మగ్గిడి గంగాధర్ , వేముల నాగరాజు , జున్ను మల్లయ్య , స్వర్గం వెంకటేశం ,బత్తుల కొండయ్య, విట్టల్ , తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు , కోవూరు వెంకటరావు ,తన్నిరు శ్రీనివాస్ , జెర్రిపోతుల చందు , చిప్ప రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## షరతులను తొలగించి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి : ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు సృజన



**వారధి న్యూస్ ,ఆత్మకూర్ :** జనగణన, నియోజకవర్గాల పునర్విభజన షరతులను తొలగించి 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు సృజన డిమాండ్ చేశారు. ఎన్ఎఫైడబ్ల్యూ విస్తృతస్థాయి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శనివారం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి గీత అధ్యక్షతన వనపర్తి కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 9 ఏళ్ళు మహిళా రిజర్వేషన్లను గురించి పట్టించుకోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఓట్ల కోసం సెప్టెంబర్ 19, 2023న చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందన్నారు. ఈ చట్టాన్ని దేశంలో జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం అమలు చేయాలని చట్టంలో షరతులు పెట్టిందన్నారు. షరతులను తొలగించి రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. మహిళలకు రాష్ట్ర శాసనసభ పార్లమెంట్ ఉభయసభల్లో మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య సెప్టెంబర్ 12, 2024న ఢిల్లీలో సమావేశమై తీర్మానించింది అన్నారు. ఇందుకోసం రెండో దశ పోరాటం చేయాలని నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ పార్లమెంట్ స్థానిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉ ందన్నారు. అందుకోసం గ్రామాల్లో సంఘాలు ఏర్పాటు చేసుకొని మహిళల హక్కుల కోసం, ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలన్నారు. మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు కోసం మహిళలు సంఘటితంగా పోరాడాలన్నారు. 33% మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని, అర్హత ఉన్న ప్రతి మహిళకు రూ. 2500 ఇవ్వాలని, పింఛన్లు పెంచాలని ప్రభుత్వాలు వెంట పడాలన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ మహాసభలుడిసెంబర్ 6, 7, 8 తేదీల్లో ఢిల్లీలో జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 33% మహిళా రిజర్వేషన్లలో కొన్ని అత్యవసరమైన మార్పులు చేయాలని నవంబర్ 23న హైదరాబాదులో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉ మ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు, సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జే. రమేష్, ఏఐటియూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ సందేశాలు ఇచ్చారు. పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు సునీత, భూమిక, శిరీష వివిధ మండలాల నుంచి మహిళా నాయకులు పాల్గొన్నారు.



## కిన్నెరసానిలో పుట్టి ట్రయల్ రన్

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా కిన్నెరసాని ప్రాజెక్ట్ శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కిన్నెరసాని ప్రాజెక్ట్ కుడి కాలువలో పుట్టి ద్వారా పర్యాటకులను ఆకర్షించే విధంగా పుట్టిలో ప్రయాణించి కలెక్టర్ ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిలో ప్రయాణించడం ద్వారా పర్యాటకులకు మంచి అనుభూతి కలుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు వీక్షిస్తూ పర్యాటకులు ఈ పుట్టి ప్రయాణం చేయడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కిన్నెరసాని అందాలను పర్యాటకులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా మత్స్యకారులు వీటిని నడిపించడం ద్వారా వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని తెలిపారు. కిన్నెరసానినీ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పర్యటనకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పుట్టి లో ప్రయాణించిన కలెక్టర్ అధికారులకు పర్యాటకులకు భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై తగు సూచనలు చేశారు. అతి త్వరలో లబ్ధిదారులను ఎంపిక చేసి విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు. ప్రాజెక్టు పార్కు నందు చేయవలసిన అభివృద్ధి పనులు పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష నిర్వాహనకు పటిష్టమైన బందోబస్తు

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదివారం మరియు సోమవారం 17, 18 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షలకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి ఐపీఎస్ తెలిపారు. జిల్లాలో 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షకు 19,465 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి, జిల్లా పోలీసు శాఖ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసింది. అభ్యర్థులు హాల్ టికెట్లు మరియు అవసరమైన గుర్తింపు పత్రాలను వెంట తీసుకురావాలి. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవడం, పరీక్షా నియమాలను పాటించడం ద్వారా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలనీ అన్నారు పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ అమలు ఉంటుందని పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి లేదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే వారికి సహకరించగలరని పేర్కొన్నారు. గ్రూప్ 3 పరీక్షా కేంద్రం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల సందర్శించినారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి డి సి ఆర్ బిరమణా రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్, ఏజజ్ పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన యోగ మాస్టర్ కొచ్చర్ల కమలరాణి




**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వాసుపత్రిలో ఉన్న ఆయుష్ హాస్పిటల్ కి యోగా టీచర్ గా కొచ్చర్ల కమలరాణి ఎంపిక కావడం జరిగింది. ఈ మేరకు ఆమె శనివారం ఆయుష్ డాక్టర్ ఉషారాణికి జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కమలరాణి మాట్లాడుతూ యోగ చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయన్నారు. అనేకమంది యోగ చేయకపోవడం వల్ల వివిధ సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. రోజువారి పనిలో భాగంగా యోగా కార్యక్రమాన్ని కొంత సమయాన్ని కేటాయించుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించి ప్రతిరోజు యోగతో పాటు ఆహార అలవాట్లను మార్చుకోవాలన్నారు. ఇదిలా ఉండగా కమలరాణి యోగ టీచర్ పోస్ట్ కు ఎంపిక కావడం పట్ల యోగ మాస్టర్స్ తో పాటు గుమలాపురం సత్యనారాయణ, పిల్లి రాజేశ్వర్ రావు, మార్థండేయ, సుగుణరావు, విమల్ అగర్వాల్, భిక్కులాల్, ఎస్.కె నభి, మల్లెల ఉషారాణి, కరిష్మా రత్నకుమారి, బరిగా పుష్పలత, పూల రవీందర్, బోగా లక్ష్మి, శ్రీనివాస్, మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.

# టిపిటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా యాదగిరి, ప్రధాన కార్యదర్శి గా వెంకట్రామిరెడ్డి



**వారధి న్యూస్ : మెదక్ బ్యూరో :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టిపిటిఎఫ్) మెదక్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డి. శ్రీనివాస్ తెలిపారు. జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాలు శనివారం మెదక్ పట్టణంలోని టిఎన్జీవో భవన్ లో సక్సెస్ ఫుల్ గా ముగిశాయి. అతిథులు గా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్,రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి కొండల్ రెడ్డి రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఆకుల రామ్ కిషన్ లు హాజరయ్యారు హాజరైనారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకట్రామిరెడ్డి నివేదికను ప్రవేశపెట్టగా, చర్చ ఆమోదం అనంతరం ఎన్నికల అధికారి రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, పరిశీలకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి నిర్వహణలో 2024 -26 రెండు సంవత్సరాల కొరకు మెదక్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మెదక్ జిల్లా అధ్యక్షులు గా కొంగోటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి గా పీ.వెంకట్ రామ్ రెడ్డి ఉపాధ్యక్షులుగా యన్. విజయ్ కుమార్,ఏం. గోపాల్ బి.యాదగిరి,కె .శ్రీనివాస్ రెడ్డి,పి. భాగ్య లక్ష్మి,డి. విఠల్ రెడ్డి,డి. ప్రభాకర్,పి. లక్ష్మణ్ జిల్లా కార్యదర్శులుగా ఎస్.సాయిబాబా, వి.పద్మ, ఏం.డి.నసీరుద్దీన్, పి. రాజయ్య,ఎం సురేందర్, ఎల్.దేవి సింగ్, ఎల్ శ్రీనివాస్ జాదవ్,వి.ఉమామహేశ్వర రాజు రాష్ట్ర కౌన్సిలర్లుగా వి సంగయ్య, డి.హీరాలాల్, బి.రాజేంద్రప్రసాద్, సిహెచ్ సంగీత,ఎండి నజీరుద్దీన్, ఏ. రమేష్,పి.రజిత లను ఎన్నుకోగా మరిన్ని కమిటీలకు కన్వీనర్ లను, ఆయా కమిటీల్లో సభ్యులను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు. నూతన కమిటీని రాష్ట్ర న్యాయకత్వం అభినందించింది.

# నేటి నుండే కార్యాచరణ మొదలుపెట్టాలి

- ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటినుండే కార్యాచరణ మొదలు పెట్టాలి
- వనపర్తి జిల్లా కేజీబీలు, ఆశ్రమ పాఠశాలల నుండి విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ, మెడికల్ సీట్లు సాధించాలి
- చదువుకుంటున్న ప్రతి విద్యార్థి పరీక్షకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి
- డిసెంబర్ 1 నుంచి ప్రత్యేక తరగతులు ప్రారంభించాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వారధి న్యూస్, వనపర్తి:** ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలోని కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలో చదువుకుంటున్న ఏ ఒక్క విద్యార్థి పదోవ తరగతి, ఇంటర్మీడియట్ ఫెయిల్ కాకుండా డిసెంబర్ 1 నుంచి ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురాబి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కేజిబివి, ఆశ్రమ పాఠశాలలు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్ తో బేటి అయ్యారు. గత విద్యా సంవత్సరం ఆయా విద్యాలయాలలో విద్యార్థులు ఫెయిల్ కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఫలితాలు ఆధారంగా చేసుకొని ఎక్కువ మంది విద్యార్థులు ఏ ఏ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారు. అందుకు గల కారణాలు అప్పుడు, ఇప్పుడు ఏ విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనకబడి ఉన్నాడో తెలుసుకొని వెనకబడిన విద్యార్థులకు డిసెంబర్ 1 నుంచి ప్రత్యేక తరగతి నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు.

# షరతులను తొలగించి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

## ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు సృజన



**వారధి న్యూస్, వనపర్తి :** జనగణన, నియోజక వర్గాల పునర్విభజన షరతులను తొలగించి 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు సృజన డిమాండ్ చేశారు. ఎన్ఎఫైడబ్ల్యూ విస్తృతస్థాయి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శనివారం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి గీత అధ్యక్షతన వనపర్తి కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 9 ఏళ్ళు మహిళా రిజర్వేషన్లను గురించి పట్టించుకోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఓట్ల కోసం సెప్టెంబర్ 19, 2023న చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందన్నారు. ఈ చట్టాన్ని దేశంలో జనగణన, నియోజక వర్గాల పునర్విభజన అనంతరం అమలు చేయాలని చట్టంలో షరతులు పెట్టిందన్నారు. షరతులను తొలగించి రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. మహిళలకు రాష్ట్ర శాసనసభ పార్లమెంట్ ఉభయసభల్లో మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య సెప్టెంబర్ 12, 2024న ఢిల్లీలో సమావేశమై తీర్మానించింది అన్నారు. ఇందుకోసం రెండో దశ పోరాటం చేయాలని నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ పార్లమెంట్ స్థానిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం గ్రామాల్లో సంఘాలు ఏర్పాటు చేసుకొని మహిళల హక్కుల కోసం, ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలన్నారు. మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు కోసం మహిళలు సంఘటితంగా పోరాడాలన్నారు. 33% మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని, అర్హత ఉన్న ప్రతి మహిళకు రూ. 2500 ఇవ్వాలని, పింఛన్లు పెంచాలని ప్రభుత్వాలు వెంట పడాలన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ మహాసభలుడిసెంబర్ 6, 7, 8 తేదీల్లో ఢిల్లీలో జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 33% మహిళా రిజర్వేషన్లలో కొన్ని అత్యవసరమైన మార్పులు చేయాలని నవంబర్ 23న హైదరాబాదులో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు, సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జే. రమేష్, ఏఐటియూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ సందేశాలు ఇచ్చారు. పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్లు సునీత, భూమిక, శిరీష వివిధ మండలాల నుంచి మహిళా నాయకులు పాల్గొన్నారు.

# పోచారం అభయారణ్యంకు నిధులెప్పుడిస్తారో...?

- గత బీఆర్ఎస్ పాలనలో పట్టించుకోని పాలకులు...
- ప్రకృతి రమణీయం...పోచారం అభయారణ్యం...
- నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని వైనం
- కాంగ్రెస్ పాలనలోనైనా మంచి రోజులొచ్చేనా..?



**వారధి న్యూస్, మెదక్ బ్యూరో :** కృష్ణ జింకల ఆవాసం... చెంగుచెంగున దుంకే కుందేళ్లు....పురివిప్పి నాట్యమాడే నెమళ్ళు... .వేగంగా పరిగెత్తే చిరుత పులులు... ఇలా ప్రకృతి రమణీయంగా పోచారం అభయారణ్యం అందరిని ఆకట్టుకొంటోంది. కాని ప్రస్తుతం ఈ అభయారణ్యం నిధులలేమితో కొట్టుమిట్టాడుతోంది. గత బీఆర్ఎస్ పాలనలో సైతం పాలకులు సవతి తల్లి ప్రేమను చూయిస్తూ నిధులు విడుదల చేయకపోవడంతో ప్రస్తుతం అభివృద్ధికి నోచుకోక అస్తవ్యస్థంగా తయారైంది. ప్రస్తుతం కాంగ్రెస్ పాలన గద్దెనెక్కడంతో కనీసం ఇప్పుడైనా నిధులు విడుదల చేసి పోచారం అభయారణ్యాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా ప్రజలు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

### గతమెంతో ఘనం...

ఆనాటి 1916 కాలంలోనే 13 వేల హెక్టార్ల విస్తీర్ణం కలిగి ఉండి పోచారం అభయారణ్యం నిజాం షికార్ ఘర్ గా పేరొందింది. .సమైఖ్యాంధ్ర పాలనలో ఇది నిర్లక్ష్యానికి గురవుతే...పదేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రం





ఆవిర్భవించింది. కనీసం తెలంగాణ పాలనలోనైనా అభివృద్ధి నోచుకుంటుందన్న ప్రజల ఆశలు అడియాసలు అయ్యాయి. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ పాలనలో సైతం ఇది కాగితాలకే పరిమితమై అభివృద్ధి నోచుకోలేదు. పోచారం అభయారణ్యం పర్యాటకులను ఆకట్టుకునేలా ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. నిజాం పాలనలో నిర్మించిన పోచారం ప్రాజెక్ట్ ఒక సరస్సులాగా ఆహ్లాదకరంగా ఉంటుంది. మెదక్ పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలో 135 చ.కి.మీ.,ల పరిధిలో వ్యాపించి ఉంది. ఆనాటి హైద్రాబాద్ రాజ్య పాలకులు ఇక్కడ వేట కొనసాగించేవారని చరిత్ర చెబుతోంది. ఇది 20వ శతాబ్ధపు ప్రారంభంలో వణ్యప్రాణుల అభయారణ్యంగా ప్రకటించబడింది. 1916 నుండి 1922 వరకు అల్లైర్ గుట్ట పోచారం సరస్సు గా ఏర్పడిన తరువాత ఈ అభయారణ్యానికి పోచారం అభయారణ్యం అని నామకరణం చేశారు. ఇది సందర్శకులకు.. అనేక క్షీరదాలకు ముఖ్యంగా...జింకలకు... పక్షులకు... ఆవాసంగా నిలిచింది... మెదక్ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా విహార కేంద్రంగా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. పోచారం ప్రాజెక్ట్ చుట్టూరా ఉన్న అటవీ ప్రాంతాన్ని...షికార్ ఘర్ పేరుతో అభివృద్ధి పరిచారు. నిజాం పరిపాలన అంతరించి స్వాతంత్ర్యం వచ్చాక 1952లో అభయారణ్యం ఏర్పడిన తరువాత కూడా నవాబులు... ఉన్నతాధికారులు, ముఖ్య మంత్రులు...మంత్రులు సైతం ఇక్కడ సేద తీరినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఈ అభయారణ్యం పరిధిలోకి మెదక్ జిల్లాలోని మెదక్, రామాయంపేట మండలాలు, నిజామాబాద్ జిల్లాలోని లింగంపేట, తాడ్వాయి, బిక్నూర్, ఎల్లారెడ్డి మండలాలున్నాయి. మెదక్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలోని హావేళిఘణపూర్ మండలం పరిధిలోని పోచమ్మరాల్ గ్రామ శివారులో పోచారం వణ్యప్రాణుల అభయారణ్యం అందాలు పర్యాటకులను ఎంతోగానూ ఆకట్టుకుంటోంది.

### ప్రముఖుల సందర్శన...

ఇటీవల పోచారం అభయారణ్యాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్య కార్యదర్శి నర్సింగరావు, ప్రత్యేక కార్యదర్శి భూపాల్ రెడ్డి, అటవీశాఖ ముఖ్యకార్యదర్శి రాజేశ్వర్ తివారి, అటవీశాఖ సిసిఎఫ్ అరుణ్ గోబ్రియల్,శోభ, హరితహారం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ లు సందర్శించారు. ఇక్కడి పరిసరాలను పరిశీలించి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని వారు ప్రకటించారు. రాష్ట్ర ఉన్నతాధికారులు సందర్శించి అభివృద్ధి చేస్తామని హామి నివ్వడంతో ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోష పడ్డారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ గా భారతీహొళ్ళికేరి ఉన్నప్పుడు పోచారం ప్రాజెక్ట్ లో టూరిజం శాఖ ద్వారా బోట్ లను ఏర్పాటు చేయించారు. బోట్ ల ట్రయల్ రన్ నిర్వహించి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ అతీ గతీ లేకుండా పోయింది..



# గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్



**వారధి న్యూస్, వనపర్తి :** నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించే గ్రూప్-3 పరీక్షలను జిల్లాలో పక్కడబందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక అధికారులు, రూట్ ఆఫీసర్లు, అన్ని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయ 8.30 నుండి 9.30 వరకు అనుమతించాలని, 9.30 కు గేట్లు మూసివేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం పరీక్షకు 1.30 నుండి 2.30 వరకు పరీక్ష కేంద్రంలో అనుమతించి 2.30 గంటలకు గేట్లు మూసివేయాలని ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత అధికారుల సమక్షంలో ప్రశ్నాపత్రాలను సీసీ కెమెరా ముందే ఓపెన్ చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచించారు. పరీక్షా హాల్లోకి విద్యార్థి హాల్ టికెట్, పెన్ను, ఏదైనా గుర్తింపు కార్డు తప్ప మరే వస్తువులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించరాదని ఆదేశించారు. ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా తీసుకోవాలని, జీరాక్ష్ సెంటర్లో మూసి ఉంచే విధంగా చూడాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 8312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో గ్రూప్ 3 పరీక్ష ప్రాంతీయ సమన్వయకర్త రామ్ నరేష్ యాదవ్, చీఫ్ సూపర్డెంట్లు, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వారధి న్యూస్, వనపర్తి :** నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించనున్నందున 18వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాలో రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్ 3 పరీక్షల నిర్వహణలో ఉంటారని అందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ రద్దు విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులు తీసుకొని దూర ప్రాంతాలను నుండి వ్యయ ప్రయాసలకు ఓర్చి ఎవరు కలక్టరేట్ కు రావద్దని సూచించారు.



# ఆలస్యంగా నిద్రపోయి.. త్వరగా లేస్తున్నారా.

మనం ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి కావాల్సిన పోషకాహారం, వ్యాయామాలతో పాటు నాణ్యమైన నిద్ర కూడా చాలా ముఖ్యం. ఉదయంపూట ఉద్యోగాలు, వివిధ పనుల్లో నిమగ్నమయ్యేవారు రాత్రిళ్లు కనీసం 7 గంటలైనా నిద్రపోవాలి. అలాగే నైట్‌షిఫ్టులు చేసేవారు పగటివేళలో క్వాలిటీ స్లీప్‌ను కవర్ చేయాలి. అలాంటప్పుడు నిద్రలేమి, ఇతర అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉండదు. కానీ కొందరి జీవన శైలి ఇందుకు భిన్నంగా ఉంటోందని నిపుణులు చెప్తున్నారు.రాత్రిళ్లు ఎలాంటి వర్క్ లేకున్నా కొందరు నిద్రపోవడానికి ఇబ్బంది పడుతుంటారు. ఎక్కువసేపు ఫోన్, టీవీ, ల్యాప్ టాప్ వంటి స్క్రీన్లను చూడటం, నిద్రకు ఉపక్రమించే సమయంలో సోషల్ మీడియాలో స్క్రోల్ చేయడం వంటివి ఆ సమయంలో నిద్రకు ఆటంకం కలిగిస్తున్నాయి. దీంతో ఏ అర్ధరాత్రి దాటాకనో నిద్రపోతుంటారు. అయితే ఉదయం పూట మళ్లీ ఉద్యోగాలకు వెళ్లడం, వివిధ పనులు ఉండటం కారణంగా త్వరగా లేవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా రాత్రి ఆలస్యంగా పడుకొని, ఉదయం త్వరగా లేవడం అనేది ఆరోగ్యంపై ప్రమాదంలో పడుతోందని నిపుణులు చెప్తున్నారు. అయితే ఏయే సమస్యలు తలెత్తుతాయో ఇప్పుడు చూద్దాం.దీర్ఘకాలిక వ్యాధులురాత్రి ఆలస్యంగా పడుకొని ఉదయం త్వరగా లేవడం ఎప్పటికీ కొనసాగుతూ ఉంటే మీరు నాణ్యమైన నిద్రను కోల్పోతారు. దీనివల్ల సిర్కాడియన్ రిథమ్ దెబ్బతింటుంది. ఫలితంగా అధిక రక్తపోటు, మధుమేహం, ఇతర దీర్ఘకాలిక అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉ ంటుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.ఒత్తిడి పెరుగుతుందితగినంతగా నిద్రలేనప్పుడు సహజంగానే మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఎందుకంటే స్ట్రెస్ వల్ల అధికమొత్తంలో కార్టిసాల్ హార్మోన్ రిలీజ్ అవుతుంది. ఇది మీలోని ఆనందాన్ని దూరం చేసి, అతి ఆలోచనలకు, మానసి రుగ్మతలకు ప్రేరణగా నిలుస్తుంది. ఆందోళన, టెన్షన్ వంటివి పెరిగిపోతాయి. నిర్లక్ష్యం చేస్తే డిప్రెషన్ వంటి తీవ్రమైన ఇబ్బందులు కూడా తలెత్తుతాయి. జ్ఞాపకశక్తి తగ్గుతుంది



# చలికాలంలో చెవిలో దురద

కాలంలో సాధారణంగా తలెత్తే సీజనల్ సమస్యల్లో చెవిపోటు, చెవిలో దురద, ఏవో వింత శబ్దాలు వినిపించడం వంటివి కూడా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెప్తురు. ముఖ్యంగా అత్యధిక మందిని దురద సమస్య వేధిస్తుంది. దీంతో అగ్గిపుల్లలకు దూది చుట్టి కొందరు, పిన్నీసులు పెట్టి కొందరు చెవిలో గోక్కుంటూ ఉంటారు. అయితే ఈ దురద సమస్య రెగ్యులర్‌గా వస్తోంటే మాత్రం ఇయర్ వాక్స్ పేరుకుపోవడం లేదా ఏదైనా వ్యాధి లక్షణం కూడా కావచ్చు అంటున్నారు నిపుణులు. బయటి పరిసరాల్లో తిరుగుతున్నప్పుడు దుమ్ము, ధూళి కణాలు చెవుల్లోకి చేరుతుంటాయి. చెవి గోడలపై పేరుకుపోతుంటాయి. చల్లటి గాలి చెవి లోపలికి ప్రవేశిస్తూ ఉంటుంది. ఇలాంటి కారణాల వల్ల కూడా దురద, వింత శబ్దాలు వస్తాయని నిపుణులు చెప్తున్నారు. కాబట్టి చెవిలో మురికి పేరుకుపోయినట్లు గమనించగానే కాటన్ బడ్‌తో శుభ్రం చేసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే డాక్టర్ల సలహాతో ఇయర్ డ్రాప్స్ కూడా వాడొచ్చు. చలికాలంలో జలుబు, అలర్జీలు, ఇన్‌ఫెక్షన్లు, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి సమస్యలు కూడా చెవిలో దురద రావడానికి కారణం అవుతుంటాయని చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు అంటున్నారు. సమస్య ఏదైనా వైద్య నిపుణుల సలహా పాటించడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

# తల్లిలో ఊబకాయం.. పిల్లలకూ ముప్పే!!

సాధారణంగా కొన్ని అనారోగ్య సమస్యలు వంశపారంపర్యంగా వస్తుంటాయి. మధుమేహం, గుండె జబ్బులు వంటి ఫ్యామిలీ హిస్టరీ కలిగిన వారి కుటుంబాల్లోని సంతానానికి అవి త్వరగా వచ్చే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెప్తుంటారు. అయితే ఇక్కడ వారసత్వంగా వచ్చే వ్యాధులు చాలా వరకు ఒకే తరహావి ఉంటాయి. కానీ గర్భధారణ సమయంలో అధిక బరువు, ఊబకాయం సమస్యను ఎదుర్కొంటున్న మహిళకు జన్మించే పిల్లలు మాత్రం పలు ఇతర అనారోగ్యాలకు కూడా గురవుతారని తాజా అధ్యయనంలో వెల్లడైంది. అవేంటో చూద్దాం. ఇటీవల అనేకమంది ఎదుర్కొంటున్న హెల్త్ ఇష్యూస్‌లో ఒబేసిటీ లేదా ఊబకాయం ఒకటి. అయితే మహిళల్లో ఇది గర్భధారణకు ముందు గానీ, తర్వాత గానీ ఉన్నప్పుడు వారికి పుట్టుబోయే బిడ్డల్లో ఆటిజం, ఏడీహెచ్‌డీ, నాడీ సంబంధిత సమస్యల ముప్పు పెరిగే అవకాశం ఉ ందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇక ఏడీహెచ్‌డీ ఉన్న పిల్లలు అతి చురుకుదనం కలిగి ఉంటారు. అదే సందర్భంలో వారిలో ఏకాగ్రత లోపిస్తుంది. ఆటిజం ఎదుర్కొంటున్న పిల్లలు తరచూ ఒకే విధమైన పనులు చేస్తుంటారు. ఇతరులతో మాట్లాడే క్రమంలో ఇబ్బంది పడతారు. ఈ సమస్యలు ఎందుకొస్తాయో కచ్చితమైన కారణాలైతే ఇప్పటి వరకు తెలియదు. కానీ వైద్య నిపుణులు



అంచనాలే ఉన్నాయి. కాగా వీటిని అన్వేషించే క్రమంలోనే యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియాకు చెందిన పరిశోధకులు ఇటీవల పరిశోధనలు నిర్వహించారు. ఈ క్రమంలో వారు మొత్తం 36 లక్షల మంది మాతా, శిశు జంటల వివరాలను ఎనలైజ్ చేశారు. అధ్యయనంలో భాగంగా పలువురి వివరాలను విశ్లేషించిన పరిశోధకులు గర్భధారణ సమయంలో మహిళల్లో ఊబకాయం కారణంగా వారికి పుట్టబోయే పిల్లల్లో ఏడీహెచ్‌డీ రిస్క్ 32 శాతం పెరుగుతోందని గుర్తించారు. అలాగే ఆటిజం రిస్క్ కూడా రెట్టింపవుతోందని కనుగొన్నారు. అలాగే ప్రెగ్నెన్సీకి ముందు అధిక బరువు, ఒబేసిటీ కలిగి ఉన్న మహిళలకు గర్భధారణ తర్వాత జన్మించే సంతానంలో అధిక బరువు 18 శాతం, ఊబకాయం ముప్పు 57 శాతం అధికంగా ఉంటున్నట్లు గుర్తించారు. ఈ పరిశోధన అధిక బరువు, ఊబకాయం అనేవి భవిష్యత్ తరాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలుసుకోవడానికి, మరిన్ని అధ్యయనాలు కొనసాగించడానికి ఉపయోగపడుతుందని రీసెర్చర్స్ పేర్కొంటున్నారు.

# కళ్లచుట్టూ ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి



సర్వేంద్రియానాం నయనం ప్రధానం' అంటారు పెద్దలు. నిజానికి కళ్లు లేకపోతే మనం ఈ ప్రపంచాన్ని, అందమైన ప్రకృతిని చూడలేం. అందుకే వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలి.అలాగే చూపు విషయంలోనే కాకుండా, మన శరీరంలోని ఇతర అనారోగ్యాలకు సంబంధించిన పలు సంకేతాలు, లక్షణాలు కూడా కళ్లచుట్టూ జరిగే మార్పుల ద్వారా తెలుసుకోవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అలాంటి వాటిలో కళ్ల చుట్టూ వలయాలు ఏర్పడటం, చర్మం రంగు మారడం, కళ్లు ఉబ్బడం కూడా ఒకటి. మీలో గనుక ఈ లక్షణం కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయద్దు. ఎందుకంటే అది గుండెపోటుకు దారితీవయచ్చు! కళ్లచుట్టూ చర్మం పసుపు రంగులోకి మారినట్లు మీకు అనుమానం వస్తే గనుక వెంటనే అలర్ట్ అవ్వాల్సిందే. ఎందుకంటే రక్తంలో లిపిడ్ స్థాయిలు అసాధారణంగా పెరిగినప్పుడు, ధమనుల్లో కొవ్వు పేరుకుపోయినప్పుడు కూడా ఇలా జరుగుతుంది. ఎప్పుడైతే ధమనుల్లో లేదా రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోతుందో అది తర్వాత క్రమంలో బ్రెయిన్ స్ట్రోక్, గుండెపోటు వంటి ప్రమాదాలకు దారితీస్తుందని నిపుణులు చెప్తున్నారు.కళ్లకింద లేదా చుట్టూత స్కిన్ ఎల్లో కలర్‌లోకి మారడమే కాకుండా కంటిలోని నల్ల గుడ్డు చుట్టూ నీలం లేదా బూడిద రంగులో కార్నియా ఏర్పడినా ప్రమాదమే. ధమనుల్లో, రక్త నాళాల్లో కొవ్వు పెరిగిందనడానికి ఇది కూడా ఒక సంకేతంగా ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. కాబట్టి ఈ లక్షణాలు ఎప్పుడు కనిపించగానే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం.



# ఆకలిని అణిచివేస్తున్న అధిక తీవ్రత వ్యాయామం..

అధిక వ్యాయామం ఆకలిని పెంచుతుందని చెప్తారు. భారీ వర్క్ అవుట్ సెషన్ తర్వాత శరీరం కేలరీలను బర్న్ చేస్తుంది. శక్తి నిల్వలను తగ్గిస్తుంది.బాడీ మరిన్ని కేలరీలను కోరుకోవడం మూలంగా.. మనకు ఆకలిగా అనిపిస్తుంది. పరిశోధకులు కూడా ఈ దృగ్విషయాన్ని ధృవీకరించారు. అయితే అధిక-తీవ్రత వ్యాయామం ఆకలిని పెంచడానికి బదులుగా అణచివేయగలదని కొత్త అధ్యయనం వెల్లడిరచింది. ముఖ్యంగా స్త్రీలలో ఆకలి హార్మోన్ గ్రెలిన్ స్థాయిలు తగ్గుతాయని తేలింది. ఇంతకు ముందు పరిశోధన సాధారణంగా ఎసిలేటెడ్ గ్రెలిన్ అని పిలువబడే గ్రెలిన్ కు సంబంధించిన ఒక రూపం గురించి మాత్రమే వెల్లడిరచింది, అయితే ఈసారి పరిశోధన రెండవ రూపమైన డీసైలేటెడ్ గ్రెలిన్ పై వెలుగునిచ్చింది. 'జర్నల్ ఆఫ్ ది ఎండోక్రైన్ సొసైటీ'లో ప్రచురించబడిన, అధ్యయనం ప్రకారం.. హై ఇంటెన్సిటీ వర్కవుట్ ఎసిలేటెడ్, డీసైలేటెడ్ గ్రెలిన్‌ను అణిచివేస్తుంది,. ఈ ప్రభావం పురుషుల కంటే స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తుంది. ఎనిమిది మంది పురుషులు, ఆరుగురు స్త్రీలపై చేసిన అధ్యయనం ఈ ఫలితాలను వెల్లడిరచింది.

# వెదురు సారంతో జుట్టు మెరుపులు

ఆరోగ్యవంతమైన జుట్టు ఎలా సాధ్యమవుతుందని ఆలోచిస్తున్నారా? మార్కెట్లో లెక్కలేనన్ని ప్రొడక్ట్స్ ఉన్నప్పటికీ.. చాలా మంది నేచురల్ సొల్యూషన్ వైపు మొగ్గుచూపుతున్నారు.జనాదరణ పొందుతున్న అటువంటి పరిష్కారం వెదురు సారం. బలం, మన్నికకు ప్రసిద్ధి చెందిన ఈ వెదురు మొక్క.. జుట్టుకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు అవసరమైన మినరల్ సిలికా సమృద్ధిగా ఉండటం వల్ల.. ఈ చెట్టు సారం జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడానికి, స్ప్లిట్స్ తగ్గించడానికి, వాల్యూమ్ పెంచడానికి సహాయపడుతుంది. మీ స్కాల్ప్‌ను పోషించే సామర్థ్యం నుంచి షైన్ అందిస్తూ చక్కగా మేనేజ్ చేస్తుంది.ఇందుకోసం తలస్నానం చేశాక వెదురు సారాన్ని కొబ్బరి లేదా అవకాడో ఆయిల్ తో కలిపి తడి జుట్టుకు పట్టించండి. ముప్పై నిమిషాలు అలాగే ఉ ంచండి. తర్వాత తలను శుభ్రం చేయండి. వారానికి రెండు సార్లు ఇలా చేయడం వల్ల జుట్టును హైడ్రేట్ చేస్తుంది. పెరుగుదలతోపాటు మెరుపు కూడా యాడ్ అవుతుంది.



వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




# డొనాల్డ్ ట్రంప్ విజయం.. గోల్డ్ మార్కెట్ పతనం!

- గోల్డ్‌కు ట్రంప్ గుబులు
- దేశీయ విపణిలో క్రమేణా క్షీణిస్తున్న ధరలు
- గత 10 రోజుల్లో తులం రూ.5,350 తగ్గుదల
- అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపుతో మార్కెట్ రివర్స్‌గేర్

**న్యూఢిల్లీ, నవంబర్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం.. గోల్డ్ మార్కెట్ పతనానికి దారితీస్తున్నది. ఈ నెల 4న ట్రంప్ గెలిచినట్టు అధికారికంగా వెల్లడైన విషయం తెలిసిందే. అయితే అప్పట్నుంచి ఇప్పటిదాకా దేశీయ విపణిలో 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) బంగారం ధర రూ.5,350 (6.5 శాతం) పడిపోవడం గమనార్హం. డాలర్ ఇండెక్స్ (డీఎక్స్‌వై) అంతకంతకూ బలపడుతుండటం.. బులియన్ మార్కెట్‌ను బేరిష్ ట్రెండ్‌లోకి నెడుతున్నది. ప్రస్తుతం తులం రూ.77వేల దరిదాపుల్లో ఉన్నది. గత నెలాఖరున మునుపెన్నడూ లేనివిధంగా రూ.82,400 పలికిన సంగతి విదితమే. హైదరాబాద్‌లో తులం 22 క్యారెట్ రేటు రూ.70వేలకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివరిదాకా డౌన్‌ట్రెండ్ కొనసాగవచ్చన్న అంచనాలే వినిపిస్తున్నాయి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక, పాలసీ నిర్ణయాలు వచ్చేదాకా గోల్డ్ రేట్ కరెక్షన్ ఉంటుందంటున్నారు. ఎందుకింత ఒత్తిడి? గత 10 రోజులుగా బంగారం ధరలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. బహిరంగ మార్కెట్‌తోపాటు కమోడిటీ ఫ్యూచర్స్ ట్రేడిరగ్‌లోనూ ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ట్రంప్ విధానాలను గమనిస్తే.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు చేపట్టారు. అమెరికాకు చైనా నుంచి వచ్చే వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధించడం, వీసా విధానాన్ని కఠినతరం చేయడం వంటివి వీటిలో ఉన్నాయి. మళ్లీ జనవరి నుంచి ఆయనే అధ్యక్షుడిగా రానుండటంతో అమెరికా ఎకానమీపై ముఖ్యంగా ఆ దేశ కరెన్సీ డాలర్‌కు ఎక్కడలేని డిమాండ్‌ను తెచ్చిపెడుతున్నది. దీంతో పెట్టుబడులన్నీ స్టాక్స్, బాండ్ల మార్కెట్ వైపు వెళ్లిపోతున్నాయి. ఫలితంగా పసిడికి ఆదరణ తగ్గి ధరల క్షీణత చోటుచేసుకుంటున్నది. ప్రభావితాంశాలివే.. బిట్‌కాయిన్‌బిట్‌కాయిన్‌పట్ల మదుపరులు చూపిస్తున్న అమితాసక్తి కూడా గోల్డ్ మార్కెట్ క్రాష్‌కు దారితీస్తున్నది. ఈ వర్చువల్ కరెన్సీకి అమెరికా మద్దతు ఉండబోతుందన్న అంచనాలే ఇందుకు కారణం. ఈ క్రమంలోనే తరలివస్తున్న పెట్టుబడులతో మళ్లీ ఆల్‌టైమ్ హైల్లో కి బిట్‌కాయిన్ విలువ వెళ్లింది. ప్రస్తుతం విలువ 89వేల డాలర్లపైనే పలుకుతున్నది. ఈక్విటీ మార్కెట్లుస్టాక్ మార్కెట్లలో నష్టాలను, ఒడిదొడుకులను తట్టుకొనేందుకు ఇన్వెస్టర్లు ఎంచుకొనే సురక్షిత పెట్టుబడి మార్గమే బంగారం. అయితే ప్రస్తుతం మారిన ట్రెండ్‌తో ఇన్నాళ్లూ పెట్టిన పెట్టుబడులను గోల్డ్ మార్కెట్ నుంచి మదుపరులు వెనక్కి తీసుకుంటున్నారు. రిస్క్ ఎక్కువగా ఉన్నా ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్ చేసేందుకు సిద్ధమైపోతున్నారు. ఈటీఎఫ్‌ల నుంచి తరలిపోతున్న నిధులే ఇందుకు నిదర్శనం. ఉద్రిక్తతలు తగ్గుతాయని.. యూరప్‌తో పాటు పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలు కూడా పసిడి ధరల్ని కిందకు లాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైతే రాజకీయ, భౌగోళిక పరిస్థితుల్లో మార్పు ఉంటుందన్న విశ్వాసం మెజారిటీ మదుపరుల్లో కనిపిస్తున్నది. డాలర్ ఇండెక్స్‌ట్రంప్ గెలుపుతో ప్రపంచ కరెన్సీగా పేరున్న అమెరికా డాలర్లకు భారీగా డిమాండ్ వచ్చిపడిరది. ఈ క్రమంలోనే డాలర్ ఇండెక్స్ పరుగులు పెడుతున్నది. దేశీయ మార్కెట్ నుంచి గతకొద్ది రోజులుగా తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం అమెరికన్ మార్కెట్లలోకే చేరుతున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో..అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరలు నేలచూపుల్నే చూస్తున్నాయి. ఔన్సు గోల్డ్ విలువ రికార్డు స్థాయిల నుంచి దిగజారింది. కొమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో 2,557.40 డాలర్లు పలికింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా పుత్తడి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది.




## దిద్దుబాటు దిశగా మార్కెట్లు

### ఆల్‌టైమ్ హై నుంచి 10 శాతానికిపైగా క్షీణించిన దేశీయ ఈక్విటీలు

**న్యూఢిల్లీ, నవంబర్ :** ఈ ఏడాది దేశీయ స్టాక్ మార్కెట్లు ఎన్నో కొత్త రికార్డులను నెలకొల్పాయి. అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) రెండూ ఆల్‌టైమ్ హైలతో అదరగొట్టాయి. అయితే ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. గతకొద్ది రోజులుగా సూచీలు వరుస నష్టాలకే పరిమితమవుతున్నాయి మరి. ఈ క్రమంలోనే సెప్టెంబర్‌లో రికార్డు స్థాయిల నుంచి గమనిస్తే.. సెన్సెక్స్, నిఫ్టీలు 10 శాతానికిపైగా పడిపోయాయి. మరికొద్ది రోజులూ దిద్దుబాటు దిశగానే ఈక్విటీ మార్కెట్లు పయనించవచ్చన్న అంచనాలున్నాయి. ఇదీ సంగతి..దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి. వాటిలో చైనా ఉద్దీపనలతో విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్‌ఐఐ) భారతీయ మార్కెట్ నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుపోతుండటం కూడా ఉన్నది. గత నెలలోనే రూ.94,000 కోట్లు తరలిపోయాయి. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికానికి (జూలై-సెప్టెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటిస్తున్న నిరాశాజనక ఆర్థిక ఫలితాలూ కారణమే. అంతేగాక మదుపరుల లాభాల స్వీకరణ, అమెరికా బాండ్ ఈల్డ్స్ పెరగడం, డాలర్ ఇండెక్స్ పరుగులు పెడుతుండటం కూడా ఉన్నాయి. సెప్టెంబర్ 27న సెన్సెక్స్ ఆల్‌టైమ్ హై 85,978.25 పాయింట్లను చేరింది. తొలిసారి నిఫ్టీ కూడా 26,277.35 పాయింట్లను తాకింది. అయితే అక్టోబర్ నుంచి మార్కెట్లలో బేరిష్ ట్రెండ్ మొదలైంది. ఈ క్రమంలోనే ఆల్‌టైమ్ హై స్థాయి నుంచి చూస్తే ప్రస్తుతం సెన్సెక్స్ 8,397.94 పాయింట్లు లేదా 9.76 శాతం కోల్పోయింది. నిఫ్టీ సైతం 2,744.65 పాయింట్లు లేదా 10.44 శాతం పడిపోయింది.




## హైదరాబాద్‌లో అలెగ్రో పరిశోధన కేంద్రం

### 500 మంది సిబ్బందిని నియమించుకోనున్న సంస్థ

**హైదరాబాద్, :** అమెరికాకు చెందిన మ్యాగ్నెటిక్ సెన్సింగ్ అండ్ పవర్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్(ఐసీ) సొల్యూషన్స్ సంస్థ అలెగ్రో మైక్రోసిస్టమ్స్.. హైదరాబాద్‌లో రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్(ఆర్‌అండ్‌డీ)ని ప్రారంభించింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో వినీత్ నార్గోల్‌వాలా మాట్లాడుతూ..అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలోభాగంగానే హైదరాబాద్‌లో నూతన ఆర్‌అండ్‌డీ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు, తెలంగాణలో శక్తివంతమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో భాగమైనందుకు సంతోషంగా ఉన్నదని, అలాగే దేశీయ సెమీకండక్టర్ ఆశయాలకు తమవంతుగా సహాయ సహకారాలు అందించనున్నట్లు చెప్పారు. నగరంలో ప్రతిభ కలిగిన ఉద్యోగులకు కొదవ లేదని, అనుకూల ప్రభుత్వ పాలసీలతో ఇక్కడి విస్తరణకు అనుకూలంగా మారిందన్నారు. ప్రస్తుతం ఆర్‌అండ్‌డీ కోసం 100 మంది ప్రతిభ కలిగిన సిబ్బ ందిని నియమించుకున్నట్లు, సమీప భవిష్యత్తులో ఈ సంఖ్యను 500కి పెంచుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్జాతీయ ఆటోమొబైల్ దిగ్గజాలైన బీఎండబ్ల్యూ, అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహన తయా రీ సంస్థలకు అలెగ్రో మైక్రోసిస్టమ్స్ కీలక విడిభాగాలను సరఫరా చేస్తున్నది.



## ప్రియంకానున్న బెంజ్ కార్లు

### జనవరి 1 నుంచి 3 శాతం వరకు పెరగనున్న ధరలు

**న్యూఢిల్లీ :** జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్-బెంజ్ మరోసారి కార్ల ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల కార్ల ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడిరచింది. ఉత్పత్తి వ్యయం అధికమవడం, ద్రవ్యోల్బణం ఒత్తిడి, నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలను పెంచాల్సి వస్తున్నదని పేర్కొం ది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో జీఎల్‌సీ మాడల్ రూ.2 లక్షల వరకు అధికమవనుండగా, టాప్-ఎండ్ మాడల్ మేబ్యాక్ ఎస్680 లగ్జరీ కారు రూ.9 లక్షల వరకు పెరగనున్నది. గడిచిన మూడు త్రైమాసికాలుగా ముడి సరుకుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ముఖ్యంగా కమోడిటీ ఉత్పత్తుల ధరలు 10 శాతానికి పైగా అధికమయ్యాయని, దీంతోపాటు లాజిస్టిక్ ఖర్చులు కూడా పెరిగాయని మెర్సిడెజ్-బెంజ్ ఇండియా ఎండీ, సీఈవో సంతోష్ తెలిపారు. డిసెంబర్ 31 లోపు బుకింగ్‌చేసుకున్న వాహనాలకు ఈ ధరల పెంపు నుంచి మినహాయింపు లభించనున్నదన్నారు. ప్రస్తుతం సంస్థ రూ.45 లక్షల నుంచి రూ.3.6 కోట్ల లోపు పలు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

## స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ మోటార్‌తో ఎలక్ట్రిక్ హొండా యాక్టీవా.. 27న ఆవిష్కరణ..!



ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హోండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్ ఇండియా (హెచ్‌ఎంఎస్‌ఐ) త్వరలో ఆవిష్కరించనున్న ఎలక్ట్రిక్ స్కూటర్ టీజర్ విడుదల చేసింది. స్విమ్ ఆర్మ్ మౌంటెడ్ యూనిట్‌గా కనిపిస్తుంది. అత్యధికంగా ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్లు మిడ్ డ్రైవ్ పర్మినెంట్ మ్యాగ్నటిక్ సింక్రోనస్ (పీఎంఎస్) మోటార్ వాడతారు. పలు ఈ-స్కూటర్లలో బీఎల్డీసీ హబ్స్, స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ మోటార్లు వాడతారు. బజాజ్ చేతక్ ఈవీ, హీరో మోటో కార్ప్ వారి విదా వీ1 వంటి స్కూటర్లలో స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ స్కూటర్లు ఉన్నాయి. బజాజ్ ఆటో, హీరో మోటో కార్ప్ దారిలోనే హోండా పయనిస్తోంది. హోండా యాక్టీవా ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మార్కెట్లోకి తెస్తున్నది. ఈవీ స్కూటర్ తయారీలో సంక్లిష్టతను, విద్యుత్ బదిలీ నష్టాన్ని స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ మోటార్ తగ్గించేస్తుంది. అందుకోసం బెల్ట్ డ్రైవ్ లేదా చైన్ డ్రైవ్ పీఎంఎస్ మోటార్ తో వస్తుందీ హోండా యాక్టీవా ఎలక్ట్రిక్ స్కూటర్. నూతన ఎలక్ట్రిక్ స్కూటర్ యాక్టీవాకు ఎల్ఈడీ హెడ్ ల్యాంప్ తోపాటు డిజిటల్ కన్సోల్, బ్లూటూత్ కనెక్టివిటీ, నేవిగేషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. వీటితోపాటు కనెక్టెడ్ టెక్ వయా ప్యాక్స్ అందిస్తోంది హోండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్. కర్ణాటకలోని నర్సాపురాలో డెడికేటెడ్ ఈవీ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తామని గతేడాదే ప్రకటించింది హోండా మోటార్ సైకిల్స్. ఈ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్‌లో 2030 నాటికి పది లక్షల యూనిట్లు తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. స్వాప్ స్వాపబుల్ బ్యాటరీ అండ్ ఫిక్స్డ్ బ్యాటరీ పవర్డ్ ఎలక్ట్రిక్ స్కూటర్ల ప్లాట్ ఫామ్ పై ఎలక్ట్రిక్ యాక్టీవా రూపుదిద్దుకుంటున్నది. హోండా మోటార్ సైకిల్ తొలి ఎలక్ట్రిక్ స్కూటర్ ఫిక్స్డ్ బ్యాటరీతో వస్తుందని భావిస్తున్నారు. హోండా మొబైల్ పవర్ ప్యాక్ ఈ ఆధ్వర్యంలో స్వాపబుల్ బ్యాటరీ ఆప్షన్‌తో మరిన్ని కమర్షియల్ అప్లికేషన్స్ సిద్ధం చేయాలని హోండా యోచిస్తున్నది. ఈ నెల 27న హోండా మోటార్ సైకిల్స్ తొలి ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరించడానికి రంగం సిద్ధం చేస్తున్నది. మిగతా ఎలక్ట్రిక్ స్కూటర్లతో పోలిస్తే హోండా ఎలక్ట్రిక్ యాక్టీవా ధర ఆకర్షణీయంగా ఉంటుందని భావిస్తున్నారు.




## త్వరలో మార్కెట్లోకి హెచ్‌ఎండీ పల్స్ 2 ప్రో

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ హెచ్‌ఎండీ తన హెచ్‌ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ ను త్వరలో మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఈ ఫోన్ యూనీసోక్ టీ612 ఎస్వోసీ ప్రాసెసర్, 20వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ ఏడాది ప్రారంభంలో హెచ్‌ఎండీ పల్స్ ప్రో ఫోన్ యూనిసోక్ టీ606 ఎస్వోసీ ప్రాసెసర్, 6.65 అంగుళాల ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. బ్లాక్ ఓషన్, గ్లేసియర్ గ్రీన్, ట్విలైట్ పర్పుల్ రంగుల్లో లభించే హెచ్‌ఎండీ పల్స్ ప్రో ఫోన్ ధర రూ.16 వేలు (180 యూరోలు) పలికింది. తాజాగా మార్కెట్లోకి రానున్న హెచ్‌ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ ఎల్ఈడీ ఫ్లాష్ తోపాటు స్క్వేర్ షేప్డ్ కెమెరా ఐలాండ్ ప్లస్ డ్యుయల్ రేర్ కెమెరా ఉంటాయి. త్వరలో రానున్న హెచ్‌ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ బ్లూ, గ్రీన్, ఎల్లో కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఐపీఎస్ ఎల్‌సీడీ హెచ్డీం డిస్ ప్లే, యూనిసోక్ టీ612 ఎస్వోసీ ప్రాసెసర్, 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఓఎస్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. హెచ్‌ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటుంది. 20 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో రానున్నది.

# తిలక్, సంజు విధ్వంసం..

## నాలుగో టీ20 భారత్ రికార్డు విజయం



**జోహెన్నస్‌బర్గ్ :** సౌతాఫ్రికాతో శుక్రవారం జరిగిన నాలుగో, చివరి టి20లో టీమిండియా ఘన విజయం సాధించింది. భారత్ విధించిన 284 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా జట్టు 18.2 ఓవర్లలో 148 పరుగులకే చేతులెత్తేసింది. సఫారీ బ్యాట్స్ మెన్లలో స్టబ్స్(43), డేవిడ్ మిల్లర్(36), మార్క్ జాన్సెన్(29)లు రాణించారు. టాప్ ఆర్డర్ ఘోరంగా విఫలమవ్వడంతో సౌతాఫ్రికా జట్టుకు ఓటమి తప్పలేదు. దీంతో టీమిండియా 135 పరుగులు భారీ తేడాతో రికార్డు విజయాన్ని నమోదు చేసింది. భారత బౌలర్లలో హర్షదీప్ సింగ్ మూడు కీలక వికెట్లు పడగొట్టగా.. స్పిన్నర్లు వం-ణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ లు చెరో రెండు వికెట్లు, పాండ్యా, రమన్ దీప్ సింగ్, రవి బిష్ణోయిలు తలో వికెట్ తీశారు. దీంతో నాలుగు మ్యాచ్ ల టీ20 సిరీస్ ను భారత్ 3-1తో గెలుచుకుంది.అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 283 పరుగుల రికార్డు స్కోరును సాధించింది. ఓపెనర్ సంజు శాంసన్, వన్‌డౌన్‌లో వచ్చిన హైదరాబాదీ యువ సంచలనం తిలక్‌వర్మలు అజేయ శతకాలతో చెలరేగి పోయారు. ఈ క్రమంలో రెండో వికెట్‌కు అభేద్యంగా 210 పరుగుల జోడిరచి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియాకు ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మలు కళ్లు చెదిరే ఆరంభాన్ని అందించారు. వరుసగా రెండు మ్యాచుల్లో డకౌట్‌గా వెనుదిరిగిన సంజు ఈసారి ఆరంభం నుంచే చెలరేగి ఆడాడు. ధాటిగా బ్యాటింగ్ చేసిన అభిషేక్ 18 బంతుల్లోనే 4 సిక్సర్లు, 2 ఫోర్లతో 36 పరుగులు చేశాడు. తర్వాత వచ్చిన తిలక్‌వర్మతో కలిసి సంజు రికార్డు పార్ట్‌నర్‌షిప్‌ను నమోదు చేశాడు. ఇటు సంజు, అటు తిలక్ సౌతాఫ్రికా బౌలర్ల ఊచకోత కోశారు. వీరిని కట్టడి చేయడంలో ఆతిథ్య జట్టు బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన తిలక్ 47 బంతుల్లోనే 10 సిక్సర్లు, 9 ఫోర్లతో అజేయంగా 120 పరుగులు చేశాడు. మరోవైపు సంజు 56 బంతుల్లో 9 సిక్సలు, ఆరు ఫోర్లతో 109 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దీంతో భారత్ స్కోరు 283 పరుగులకు చేరింది.

## మూడు విభాగాల్లోనూ పేలవ ప్రదర్శనే ఓటమికి కారణం

### దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్



సొంత గడ్డపై భారత్ చేతిలో దక్షిణాఫ్రికా ఘోర పరాభవం చవిచూసింది. నాలుగు మ్యాచుల టీ20 సిరీస్‌లో 3-1 తేడాతో ఓడిపోయింది. జోహెన్నెస్‌బర్గ్ వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఓటమి అనంతరం దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ మాట్లాడాడు. సిరీస్ ఓటమిపై స్పందించాడు. మూడు విభాగాల్లోనూ (బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్)లో పేలవ ప్రదర్శనే కారణం అని చెప్పాడు. ఈ ఓటమి భాదించిందని అన్నాడు. ఇక నాలుగో టీ20 మ్యాచ్‌లో వైడ్‌ల రూపంలో 17 పరుగులు సమర్పించడంపై అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ సమం చేయాలని భావించినట్లు చెప్పుకొచ్చాడు. అయితే.. అన్ని విభాగాల్లో విఫలం కావడంతో ఓడిపోయామన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే భారత జట్టు అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో ఒత్తిడి తీసుకువచ్చిందన్నాడు.బంతులను నేరుగా స్టంప్స్ పైకి వేయాలన్నాడు. రెండు లేదా మూడు వైడ్లు వేస్తే ఓకే కానీ 15 ప్లస్ వైడ్స్ వేయడం సరైంది కాదన్నాడు. తమ ప్రణాళికలను మైదానంలో సమర్థవంతంగా అమలు చేయలేకపోయామని చెప్పుకొచ్చాడు. జట్టు సరైన మార్గంలో నడవాల్సి ఉందని, 2026 టీ20 ప్రపంచకప్‌లోపు సాధిస్తామనే ధీమాను వ్యక్తం చేశాడు. ఇక ఈ సిరీస్‌లో మార్కో జాన్సెన్, గెరాల్డ్ కొయెట్జీ ప్రదర్శనలు సానుకూలాంశలు అని మార్‌క్రమ్ చెప్పాడు. ఇక నాలుగో టీ20 మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగులు చేసింది. తిలక్ వర్మ (120 నాటౌట్‌బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్సర్లు), సంజూ శాంసన్ (109 నాటౌట్‌బీ 56 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్సర్లు ) మెరుపు శతకాలతో చెలరేగారు. అభిషేక్ శర్మ (36బీ 18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరగులకే కుప్పకూలింది. దీంతో భారత్ 135 పరుగుల తేడాతో గెలుపొందింది.



## తొలి టెస్టుకు శుభ్‌మన్ గిల్ దూరమయ్యే అవకాశాలు

సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేన ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. దీంతో సిరీస్ హెూరాహెూరీగా సాగడం ఖాయంగా అనిపిస్తోంది. అయితే ప్రాక్టీస్‌లో భారత ఆటగాళ్లకు వరుసగా గాయాలవుతున్నాయి. సిరీస్ ఆరంభం కాకముందే ఏకంగా ముగ్గురు స్టార్ ప్లేయర్లు గాయపడ్డారు. కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లిలకు గురువారం గాయాలైన విషయం తెలిసిందే. తాజాగా ఆ జాబితాలో శుభ్‌మన్ గిల్ కూడా చేరాడు.శుభ్‌మన్ గిల్ బొటనవేలు ఫ్రాక్చర్ అయ్యింది. స్లిప్‌లో క్యాచ్ పడుతుండగా గాయపడ్డాడు. స్కానింగ్ అనంతరం గిల్‌కు తీవ్రమైన గాయం అయినట్లు తెలుస్తోంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా జరగనున్న తొలి టెస్టుకు అతను దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. "మ్యాచ్ సిమ్యులేషన్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా శుభ్‌మన్ గిల్ బొటనవేలుకు గాయమైంది. వైద్యసిబ్బంది సూచనల మేరకు స్కానింగ్ చేయగా బొటనవేలు ఫ్రాక్చర్ అయినట్లు తెలిసింది. తొలి టెస్టుకు అందుబాటులో ఉండటం దాదాపు కష్టమే. రెండో టెస్టు ప్రారంభ సమయానికి మాత్రం పూర్తిగా కోలుకోగలడు" అని సంబంధిత వర్గాలు తెలిపాయి.అంతకుముందు కేఎల్ రాహుల్ గాయపడిన విషయం తెలిసిందే. ప్రసిధ్ కృష్ణ వేసిన బంతికి రాహుల్ మోచేతికి గాయమైంది. నొప్పి తీవ్రత, సుదీర్ఘ సిరీస్ షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకొని కేఎల్ రాహుల్ మైదానాన్ని వీడాడు. మరోవైపు విరాట్ కోహ్లికి కూడా గాయమైందని ఆస్ట్రేలియా మీడియా పేర్కొంది. అంతేగాక మిస్టరీ గాయం కోసం కోహ్లి స్కానింగ్‌కు కూడా వెళ్లాడని రాసుకొచ్చింది. అయితే కోహ్లి బాగున్నాడని, అతని విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.కాగా, వ్యక్తిగత కారణాలతో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పెర్త్ టెస్టుకు దూరమవుతున్నాడని ప్రచారం సాగుతున్న వేళ కీలక ఆటగాళ్లు గాయాలపాలవ్వం టీమిండియా శిబిరంలో ఆందోళన కలిగిస్తోంది. రోహిత్ స్థానంలో కేఎల్ రాహుల్ బదులుగా గిల్‌ను ఓపెనర్‌గా పంపాలని సూచనలు వస్తున్న వేళ.. గిల్‌కు గాయమవ్వడం గమనార్హం. అయితే గురువారమే రితికా పండంటి మగబిడ్డక జన్మనివ్వడంతో రోహిత్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండే అవకాశమూ ఉంది.

### ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్

నవంబర్ 22-26: తొలి టెస్టు- పెర్త్ (ఉదయం 7.30)
డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ (ఉదయం 9.30)
డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50)
డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు)
జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).



## ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ షెడ్యూల్ మార్పు

వచ్చే ఏడాది జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ షెడ్యూల్‌లో ఐసీసీ మార్పులు చేసింది. ట్రోఫీ టూర్‌ను పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో నిర్వహించడంపై భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో.. గ్లోబల్ బాడీ ఆఫ్ క్రికెట్ పీఓకేను చేర్చని సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ట్రోఫీ టూర్ ఇప్పుడు కరాచీ, రావల్పిండి, ఇస్లామాబాద్, ఖైబర్ పఖ్తుంక్వాలో జరుగనుంది. తాజాగా.. ఐసీసీ పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఐసీసీ తన 'గ్లోబల్ ట్రోఫీ టూర్'ని శనివారం ప్రకటించింది. ఇస్లామాబాద్‌లో టూర్ ప్రారంభం కానుందని ఐసీసీ పేర్కొంది.ట్రోఫీ టూర్ పాకిస్తాన్ రాజధాని నవంబర్ 16న ఇస్లామాబాద్‌లో ప్రారంభం కానుంది. నవంబర్ 17న తక్షిలా, ఖాన్‌పూర్.. నవంబర్ 18న అబోటాబాద్, నవంబర్ 19న ముర్రే, నవంబర్ 20న నథియా గలీ, నవంబర్ 22 నుండి 25న కరాచీలో ముగుస్తుంది. అంతకుముందు.. నవంబర్ 14న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్కర్డు, ముర్రీ, హుంజా, ముజఫరాబాద్ వంటి నగరాలలో ట్రోఫీ నిర్వహిస్తుందని ప్రకటించింది. కాగా.. భద్రతా సమస్యలపై టీమిండియా పాకిస్తాన్‌కు వెళ్లడం లేదన్న సంగతి తెలిసిందే..

ట్రోఫీ టూర్ యొక్క ముఖ్య తేదీలు:
16 నవంబర్ - ఇస్లామాబాద్, పాకిస్తాన్
17 నవంబర్ - తక్షిలా మరియు ఖాన్పూర్, పాకిస్తాన్
18 నవంబర్ - అబోటాబాద్, పాకిస్తాన్
19 నవంబర్- ముర్రే, పాకిస్తాన్
20 నవంబర్- నథియా గాలి, పాకిస్థాన్
22 - 25 నవంబర్ - కరాచీ, పాకిస్తాన్
26 - 28 నవంబర్ - ఆఫ్ఘనిస్తాన్
10 - 13 డిసెంబర్ - బంగ్లాదేశ్
15 - 22 డిసెంబర్ - దక్షిణాఫ్రికా
25 డిసెంబర్ - 5 జనవరి - ఆస్ట్రేలియా
6 - 11 జనవరి - న్యూజిలాండ్
12 - 14 జనవరి - ఇంగ్లండ్
15 - 26 జనవరి - భారతదేశం
27 జనవరి - ఈవెంట్ ప్రారంభం- పాకిస్తాన్




## మైక్ టైసన్‌ను మట్టి కరిపించిన 27 ఏళ్ల యూట్యూబర్


యూట్యూబర్ బాక్సర్‌గా మారిన 27 ఏళ్ల జేక్ పాల్ ప్రముఖ బాక్సర్‌లలో ఒకరైన 58 ఏళ్ల మాజీ హెవీవెయిట్ ఛాంపియన్ మైక్ టైసన్‌ను ఓడించాడు. డల్లాస్ కౌబాయ్స్ హెూమ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరిగింది. 27 ఏళ్ల జేక్ పాల్ కీలక మ్యాచ్‌లో టైసన్‌ను ఓడించాడు ఏకగ్రీవ నిర్ణయంతో జేక్ పాల్ గెలిచాడు. మ్యాచ్ ఆశించిన స్థాయిలో ఉత్కంఠగా సాగలేదు. మ్యాచ్‌కు ముందు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కానీ, మ్యాచ్ తర్వాత ఇద్దరూ ఒకరినొకరు గౌరవించుకోవడం కనిపించింది. ఆఖరి గంట మోగడానికి ముందు, పాల్ కూడా టైసన్‌కు వంగి గౌరవం ఇచ్చాడు. న్యాయనిర్ణేతలు 80-72, 79-73, 79-73 తేడాతో జేక్ పాల్‌ను విజేతగా ప్రకటించారు. టైసన్ ప్రారంభంలో దూకుడు వైఖరిని అవలంభించాడు. కొన్ని మంచి పంచ్‌లు చేశాడు, కానీ మిగిలిన సమయంలో టైసన్ పెద్దగా దాడి చేయలేకపోయాడు. 58 ఏళ్ల టైసన్ తన 20 ఏళ్ల కెరీర్‌లో మొదటి సారి ప్రొఫెషనల్ ఫైట్‌లో పెద్దగా ఏమీ ప్రభావం చూపలేకపోయాడు. ఆరంభం తర్వాత పాల్ మరింత దూకుడుగా కనిపించాడు, కానీ అతని పంచ్‌లు అంత ప్రభావవంతంగా లేవని నిరూపించాడు. ఇద్దరి మధ్య వయసు తేడా స్పష్టంగా కనిపించింది.బౌట్ అనంతరం మైక్ టైసన్, జేక్ పాల్ మామూలుగానే అభివాదం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. 2005లో కెవిన్ చేతిలో ఓటమి తర్వాత మైక్ టైసన్ ప్రొఫెషనల్ బాక్సింగ్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు జరిగిన బౌట్‌లో తలపడటం కోసం మైక్ టైసన్ సుమారు రూ.168 కోట్లు, జేక్ పాల్ దాదాపు రూ.337 కోట్లు పొందనున్నట్లు సమాచారం. ఈ పోరాటం వాస్తవానికి జూలై 20న జరగాల్సి ఉంది, అయితే టైసన్ అనారోగ్యం కారణంగా దానిని వాయిదా వేయాల్సి వచ్చింది. టైసన్ కడుపులో పుండుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు.



## జూనియర్ హిట్ మ్యాన్ వచ్చేశాడు..

టీమిండియా కెప్టెన్, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ రెండో సారి తండ్రయ్యారు. శుక్రవారం (నవంబర్ 15) రోహిత్ భార్య రితికా సజ్దే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. రోహిత్, రితికలకు ఇది రెండవ సంతానం. ఇప్పటికే వీరికి కూతురు జన్మించిన సంగతి తెలిసిందే. మరోసారి త్రండ్కైన రోహిత్ కు ప్రముఖ క్రికెటర్లు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కాగా, ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ లో భాగంగా రోహిత్ మొదటి టెస్టు మ్యాచ్‌కు దూరం కానున్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. తన భార్య డెలివరీ కారణంగా రోహిత్ అందుబాటులో ఉంటాడా? లేదా అనే దానిపై కోచ్ గౌతమ్ గంభీర్ కూడా స్పష్టత ఇవ్వలేకపోయాడు. ఇప్పటికే టీమిండియా ఆటగాళ్లు ఆస్ట్రేలియా వెళ్లి ప్రాక్టీస్ కూడా మొదలెట్టారు. అయితే, రోహిత్ మాత్రం ఇంకా ఇండియాలోనే ఉన్నారు. ముంబై స్టేడియంలోనే ప్రాక్టీస్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా రోహిత్త భార్య మగ బిడ్డకు జన్మనివ్వడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరి రోహిత్ తొలి టెస్టు ఆడుతాడో లేదో చూడాలి..

# తొలితరం దర్శకుడు తపన్ సిన్హా



నవంబర్ 20 నుంచి గోవాలో జరిగే 55వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రత్యేక గౌరవాన్ని పొందనున్నారు దర్శకుడు తపన్ సిన్హా. ఆయనతో పాటు రాజ్ కపూర్, మహమ్మద్ రఫీ, అక్కినేని నాగేశ్వరరావులకు ఈ గౌరవం దక్కనుంది. ఆ సందర్భం గా తపన్ సిన్హా గురించి నాలుగు మాటలు... బెంగాలీలకు సాహిత్యం పట్ల ఉన్న భక్తి, చలనచిత్రాలు, సంగీతం, రంగస్థలం పట్ల వారికి ఉన్న ప్రేమ బహుశా ప్రపంచంలోనే మరే ఇతర ప్రజలకంటే కూడా అసమానమైనది. బెంగాలీ సినీరంగం అనగానే సత్యజిత్ రే, మృణాల్ సేన్, రిత్విక్ ఘటక్ ఇట్లా పలు పేర్లు మనకు స్ఫురణలోకి వస్తాయి. అదే స్థాయిలో బెంగాలీ సినిమాకు సేవలందించి ముందు వరసలో నిలబడ్డవాడు తపన్ సిన్హా. ఠాగూర్ అన్నా, ఠాగూర్ రచనలన్నా ముఖ్యంగా కథ లన్నా అమితంగా ఇష్టపడే తపన్ సిన్హా ఠాగూర్ అనేక కథల్ని సినిమాలుగా రూపొందించాడు. కమర్షియల్‌గా కూడా విజయవంతమయిన సినిమా దర్శకుడాయన. కిటికీలన్నీ తెరిచి ఉంచాలి అంటూ.. ఎన్నో వైవిధ్యమైన సినిమాలు తీసిన తపన్ సిన్హా ఇట్లా "నన్ను నేను బ్రతికించుకోవడానికి, సినిమా దర్శకుడిగా మెరుగ్గా ఉండటానికి ప్రధాన కారణం నేను నా సృజనను పునరావృతం చేయను. కేవలం ఒకే జానర్‌కి కట్టుబడి ఉండలేను. ఇది నేను విదేశీ చిత్ర దర్శకుల్నించి నేర్చుకున్నాను. వారి కెరీర్‌ను పరిశీలిస్తే, వారు బైబిల్‌పై సినిమా తీసిన తర్వాత ప్రేమ కథపై పని చేయడం చూస్తాం. లేదా ఓ కామెడీని చిత్రీకరించడం చూస్తాం. లేదా వారి తదుపరి వెంచర్ కోసం సంగీతాన్ని రూపొందించడానికీ లేదా చిత్రీకరించడానికీ ప్లాన్ చేయడం లాంటివి చూస్తాం. అంటే అధిక శాతం మంది ఏదో ఒకే ఒక జానర్‌కి పరిమితం కాకుండా వుంటారు. వాళ్లే నాకు ప్రేరణ. ఇంకా చెప్పాలంటే నా ఈ గది నిండా కిటికీలు ఉన్నాయి. ప్రపంచాన్ని బాగా తెలుసుకోవాలంటే వాటన్నింటినీ విశాలంగా తెరిచి ఉంచాలనుకుంటాను. ఒక కిటికీని మాత్రమే తెరిచి ఉంచడం, మిగతావాటిని దృఢంగా మూసి వేయడం వల్ల ప్రయోజనం లేదు. అందుకే నేను నా సబ్జెక్టులనూ, వాటి నేపథ్యాన్ని మారుస్తూ ఉంటాను. ఇది సృజనాత్మక మనస్సును అప్ర మత్తంగా ఉంచుతుంది. ఖచ్చితమైన పనిని మంచి స్థితిలో ఉంచుతుంది. నా మనస్సును స్తబ్దత ఆవరించాడాన్ని నేను ఎప్పుడూ అనుమతించను." అంటారు. సౌండ్ రికార్డిస్టుగా మొదల్కె... భారతీయ సినిమా దర్శకుల్లో మొదటి తరానికి చెందిన వాడు తపన్ సిన్హా. ముప్పై ఎనిమిది సినిమాలు తీసాడు. ప్రధానంగా బెంగాలీ సినిమా దర్శకుడిగానే ఉన్నప్పటికీ హిందీలో కూడా పలు సినిమాలు తీశాడు. ఆయన అనేక అవార్డులు అందుకున్న దర్శకుడు. 'తపన్ దా' గా అందరి మన్ననలను అభిమానాన్నీ చూర గొన్న వాడాయన. ఆయన 1924లో జన్మించా డు. ఆయన తన సినీరంగ జేవితాన్ని 1946లో న్యూ థియేటర్స్‌లో సౌండ్ రికార్డిస్ట్‌గా ప్రారంభించాడు. కలకత్తాలో మొదలయిన ఆయన సినీ జీవితం 1950లో లండన్‌లో జరిగిన ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొనడంతో ఓ మలుపు తిరిగింది. ఆయనకు పైన్ ఫుడ్ స్టూడియోలో ఆడియో ఇంజినీర్‌గా ఉద్యోగం రావడంతో అక్కడే ఉండిపోయాడు. లండన్లో శిక్షణ పొంది కొంతకాలం వుండి తిరిగి వచ్చిన తర్వాత కలకత్తాలో తన దృష్టి మొత్తం దర్శకత్వం పైనే సారించాడు. 16 జాతీయ ఫిలిం అవార్డుల గ్రహీతఆయన చిత్రావళి 'అంకుష్'తో 1953లో ఆరంభమయింది. ఆయన నిర్మించిన చిత్రాలకు 16 జాతీయ ఫిలిం అవార్డులు అందుకున్నాడు. 'కాబూలీవాలా', 'హతే బాజారే', చిత్రాలకు రాష్ట్రపతి పురస్కారాలు అందుకున్నాడు. ఠాగూర్ కాబూలివాలా కథని మొదట బెంగా లీలో సినిమాగా రూపొందించినవారు తపన్ సిన్హా. ఆ తర్వాత బిమల్ రాయ్ అనేదాన్ని హిందీలో తీశారు. తపన్ సిన్హా పిల్లల కోసం రూపొందించిన 'సఫేద్ హాతి' సినిమాకు ఉత్తమ బాలల చిత్రం అవార్డు కూడా అందుకున్నాడు. ఇక తపన్ దా రూపొందించిన 'ఏక డాక్టర్ కి మౌత్' సినిమాకు గాను 1990లో జాతీయ ఉత్తమ దర్శకుడి అవార్డును అందుకున్నాడు. ఇక 'వీఎల్ చైర్' లాంటి సినిమా అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొని విశేష ప్రశంసల్ని అందుకుంది. వాస్తవికతకు ప్రాణం పెట్టి..అంతర్జాతీయ అవార్డుల విషయానికి వస్తే ఆయన అనేక పురస్కారాలు అందుకున్నాడు. కాబూలీవాలా బెర్లిన్ ఫిలిం ఫెస్టివల్‌లో ఉత్తమ సంగీత అవార్డు, 'లావూ హాపతే', క్షుదితా పాషన్', 'హాన్సులి బంకర్', 'అతిథి', చిత్రాలకు వెనీస్ ఫిలిం ఫెస్టివల్‌లో, 'హతే బజారు' ఆసియన్ ఫిలిం ఫెస్టివల్‌లో రాయల్ కప్ అవార్డు, 'సగీనా మహార్'కు ఆఫ్రో ఆసియన్ అవార్డు, 'హార్మోనియం'కు ఆసియన్ ఫిలిం ఫెస్టివల్‌లో సంగీతం, అందులో నటిం చిన నటులకు ఉత్తమ నటనకు అవార్డులు అందుకున్నారు. ఇక 1980లో తీసిన 'బందారామేన్ బాగన్'కు జాతీయ అవార్డును అందుకున్నాడు. 1981 తపన్ సిన్హా తీసిన 'అదాలత్ ఓ ఎక్తిమాయి'లో సమాజంలో వేళ్లూనుకుని వున్న అవకాశవాదాన్ని భావస్ఫోరకంగా చిత్రిం చాడు. ఈ చిత్రంలో స్త్రీ పాత్ర ప్రోటాగానిస్ట్, ఆ పాత్రని కేంద్రంగా చేసుకుని సమాజంలో వున్న మనుషుల చిత్ర విచిత్ర ప్రవర్తనలను ముఖ్యంగా పురుషుల దురహంకారాన్ని, అధి కార వర్గాల మోసాల్ని అత్యంత వాస్తవికంగా చిత్రించాడాయన. ఇక తపన్ సినిమాల్లో సంగీ తం ప్రధాన పాత్ర పోషించింది. ఆయన తన చిత్రా ల్లో ఎలాంటి మెలోడ్రామాను అంగీకరించలేదు. అన్నీ వాస్తవిక కోణంలోంచే తీశారు. ఇంకా ఆనాటి దర్శకుల్లో పోటీ కంటే పరస్పర సహకారం అధికంగా ఉండేది. తాను తీస్తున్న ఒక సినిమాలో రవీంద్ర సంగీతను ఉపయోగిం చమని సత్యజిత్ రే సూచించాడని తపన్ సిన్హా ఒక చోట ఆనందంగా చెప్పుకున్నాడు. ఇట్లా అర్థవంతమైన కవితాత్మకమైన సినిమాలు రూపొందించి ప్రథమ శ్రేణి దర్శకుల్లో నిలబడ్డ తపన్ 2009 జనవరి 15న మరణించాడు.



## దుమ్మురేపిన శివ రాజ్‌కుమార్

కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, యంగ్ సెన్సేషన్ రుక్మిణి వసంత్,రాహుల్ బోస్ తదితరులు నటించిన చిత్రం భైరతీ రనగల్. పాపులర్ డైరెక్టర్ నార్తన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు గీతా శివరాజ్‌కుమార్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో నానా పాటేకర్, యోగిబాబు, దేవరాజ్ తదితరులు నటించారు. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించారు. నవంబర్ 15న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అయింది. ఈ సినిమా బడ్జెట్ ఎంత? కలెక్షన్ల వివరాలు ఎంత? బ్రేక్ ఈవెన్ టార్గెట్ ఎంత అనే వివరాల్లోకి వెళితే..భైరాతీ రానగల్ సినిమా విషయానికి వస్తే.. నార్తన్ తొలి చిత్ర దర్శకుడిగా పరిచయమవుతూ రూపొందించిన చిత్రం మఫ్టీ మూవీకి ప్రీక్వెల్‌గా ఈ మూవీని తెరకెక్కించారు. గ్యాంగ్‌స్టర్‌గా మారిన లాయర్ భైరాతీ రనగల్ జీవితం ఆధారంగా రూపొందింది. కన్నడ రాష్ట్రాన్ని కనుసైగల్లో రాణించిన ఈ గ్యాంగ్‌స్టర్‌ను అండర్ కవర్ ఆపరేషన్ ద్వారా అరెస్ట్ చేశారు. అయితే భైరాతీ రానగల్ టైటిల్ పాత్రను శివరాజ్ కుమార్ పోషించారు. గీతా పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందించిన ఈ సినిమాకు భారీ బడ్జెట్‌తో రూపొందించారు. ఈ సినిమాలో నటించిన ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు పారితోషికం, ప్రమోషనల్ ఖర్చులతో కలిపి ఈమూవీని సుమారుగా 20 కోట్ల రూపాయలతో నిర్మించారు. ఈ సినిమాను అత్యధికంగా కన్నడలోనే రిలీజ్ చేశారు. వరల్డ్ వైడ్‌గా ఈ సినిమాను 1000 స్క్రీన్లలో రిలీజ్ చేశారు. భైరాతీ రనగల్ జీవిత కథపై ఆసక్తి ఉండటం, శివరాజ్ కుమార్ సినిమా కావడంతో తొలి రోజు మంచి ఆదరణ లభించింది. ఈ సినిమాకు కన్నడలోని ప్రధాన పట్టణాల్లో భారీగా ఆక్యుపెన్సీ నమోదైంది. ఈ సినిమా మార్నింగ్ షోకు 55 శాతానికిపైగా, మ్యాట్నీకి 60 శాతం, ఫస్ట్ షోకు 65 శాతం, సెకండ్ షోకు 70 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. బెంగళూరు, శివమొగ, మంగళూరు ప్రాంతాల్లో ఎక్కువగా ఆక్యుపెన్సీ కనిపించింది. భైరాతీ రనగల్ మూవీ సినిమా కలెక్షన్ల విషయానికి వస్తే..కన్నడలోనే 2 కోట్ల రూపాయలు నికరంగా, 4 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను నమోదు చేసింది. ఇతర రాష్ట్రాల్లోను అలాగే ఓవర్సీస్‌లో కలిపి 6 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. వారాంతంలో ఈ సినిమాకు భారీగా కలెక్షన్లు వచ్చే అవకాశం ఉంది అని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నారు. భైరాతీ రనగల్ మూవీ సుమారుగా ఓ మోస్తారు బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో బాక్సాఫీస్ జర్నీని మొదలుపెట్టింది. ఈ సినిమా లాభాల్లోకి రావాలంటే 21 కోట్ల రూపాయల కలెక్షన్లు రాబట్టాల్సి ఉంటుంది. ఈ సినిమా తొలివారంలోనే బ్రేక్ ఈవెన్ టార్గెట్ బ్రేక్ చేస్తుందనే ట్రేడ్ వర్గాలు వెల్లడిరచారు. రానున్న రోజుల్లో ఎలాంటి కలెక్షన్లు రాబడుతుందో వేచి చూడాల్సిందే.



## గ్లామర్ వరల్డ్ లో హాట్ టాపిక్ అవుతున్న ఖుషీ కపూర్

త్వరలో నటిగా ఎంట్రీ ఇవ్వబోతున్న స్టార్ కిడ్ ఖుషీ కపూర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతున్నారు. కెరీర్ స్టార్టింగ్‌లో జాన్వీ చేసిన హాడావిడి కన్నా..ఖుషీ చేస్తున్న హడావిడి కాస్త ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా ఈ బ్యూటీ రిలేషన్‌షిప్ స్టేటస్‌కు సంబంధించిన సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. త్వరలో నటిగా ఎంట్రీ ఇవ్వబోతున్న స్టార్ కిడ్ ఖుషీ కపూర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతున్నారు. కెరీర్ స్టార్టింగ్‌లో జాన్వీ చేసిన హాడావిడి కన్నా.. ఖుషీ చేస్తున్న హడావిడి కాస్త ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా ఈ బ్యూటీ రిలేషన్‌షిప్ స్టేటస్‌కు సంబంధించిన సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. శ్రీదేవి గైడెన్స్‌తోనే వెండితెర ఓనమాలు దిద్దుకున్న జాన్వీ.. నటిగా ప్రూవ్ చేసుకున్నా, బాలీవుడ్‌లో స్టార్ ఇమేజ్ అందుకోలేకపోయారు. తన విషయంలో జరిగిన పొరపాటు తన చెల్లెలి విషయంలో జరగకుండా జాగ్రత్త పడుతున్నారు జూనియర్ శ్రీదేవి. ప్రమోషన్ విషయంలోనే కాదు సోషల్ మీడియా ప్రజెన్స్ విషయంలోనూ ఖుషీ యాక్టివ్‌గా ఉండేలా గైడ్ చేస్తున్నారు. డిజిటల్ మూవీ ది ఆర్చీస్‌తో గ్లామర్ వరల్డ్‌కి పరిచయం అయిన ఖుషీ కపూర్, త్వరలో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీకి రెడీ అవుతున్నారు. కానీ వెండితెర మీద మెరవకు ముందే.. డేటింగ్ న్యూస్‌తో ట్రెండిరగ్‌లోకి వచ్చేశారు ఖుషీ. రీసెంట్‌గా జిగ్రా మూవీతో పాన్ ఇండియా రేంజ్‌లో పేరు తెచ్చుకున్న వేదాంగ్ రైనాతో ఖుషీ ప్రేమలో ఉన్నారన్న మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో హాట్ ఫోటోస్‌తో రచ్చ చేస్తున్న ఖుషీ, పర్సనల్ లైఫ్‌కు సంబంధించిన విషయాలు కూడా హింట్ ఇస్తున్నారు. రీసెంట్‌గా బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి వెకేషన్‌కు వెళ్లిన ఈ బ్యూటీ, తన బ్రాస్లెట్ మీద వేదాంగ్ పేరు కనిపించేలా ఫోటోను షేర్ చేశారు.

## చైనాలో రిలీజ్ కానున్న విజయ్ సేతుపతి బ్లాక్ బస్టర్ మూవీ



కోలీవుడ్ విలక్షణ నటుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా నటించిన రీసెంట్ చిత్రం "మహారాజ". యువ దర్శకుడు నితిలాన్ స్వామినాథన్ దర్శకత్వం వహించాడు. ఎలాంటి అంచనాలు, పెద్దగా ప్రమోషన్స్ లేకుండా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని విడుదలైన అన్నీ చోట్ల భారీ కలెక్షన్లు రాబట్టింది. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఊహించని విజయం సాధించి రూ. 100 కోట్లకుపైగా వసూలు చేసింది. కాగా ఈ సినిమాను 20 కోట్ల రూపాయల బడ్జెట్‌తో తెరకెక్కించారు నిర్మాతలు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చిత్ర హీరో విజయ్ సేతుపతి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఈ చిత్రంలో నటించాడట. సినిమా విడుదలయ్యాక లాభాల్లో వాటా తీసుకోమని కోరగా ఆయన అంగీకరించి ఫ్రీగా ఈ చిత్రంలో నటించారట. విడుదల నాటి నుండి సూపర్ హిట్ తో దూసుకు వెళ్లింది ఈ సినిమా. జూన్ 14వ తేదీన విడుదలైన ఈ సినిమా 50 రోజులు విజయవంతంగా ఆడిరది. ఇటు తెలుగులోను మహారాజా సూపర్ హిట్ సాధించింది. రెండు తెలుగు రాష్ట్రాలలో మహారాజామహారాజ సినిమా విజయ్ కెరీర్లో బిగ్గెస్ట్ హిట్ అయ్యిన సంగతి తెలిసిందే. మరి సాలిడ్ ఎమోషన్స్ తో రివెంజ్ థ్రిల్లర్ గా వచ్చిన ఈ చిత్రం తమిళ్ సహా తెలుగులో కూడా మూసుకుని ఉన్న థియేటర్స్ తలుపులు తెరిచేలా చేసింది. అయితే ఇపుడు ఈ సినిమా ఇంట్రెస్టింగ్ గా చైనాలో థియేట్రికల్ రిలీజ్ సిద్ధం అయ్యింది. అక్కడ డబ్బింగ్ అయ్యి ఈ నవంబర్ 29న రిలీజ్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. మరి ఈ చిత్రం అక్కడ ఎలాంటి రెస్పాన్స్ ని అందుకుంటుందో చూడాలి. ఇక ఈ చిత్రం విజయ్ సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చి గుర్తుండిపోయే హిట్ గా నిలిచింది. 20కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది.



## నాగచైతన్యకు ఫ్రెండ్‌గా, లవర్‌గా, తల్లిగా నటించిన ఏకైక హీరోయిన్..

అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం తండేల్ చిత్రీకరణలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే మంచి క్యూరియాసిటి నెలకొంది. ఇందులో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా.. ఈ నుంచి అప్డేట్స్ ఆసక్తిని కలిగిస్తున్నాయి. అక్కినేని నాగార్జున నటవారసుడిగా జోష్ తో హీరోగా తెరంగేట్రం చేశారు నాగ చైతన్య. మొదటి కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ నటుడిగా మంచి మార్కులు కొట్టేశారు చైతూ. ఆ తర్వాత వరుస లతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే వరుస లతో అలరిస్తున్నప్పటికీ ఇప్పటివరకు చైతూ ఖాతాలో సరైన బ్రేక్ రాలేదు. దీంతో ఇప్పుడు అక్కినేని ఫ్యాన్స్ ఆశలన్నీ తండేల్ చిత్రంపైనే ఉన్నాయి. దాదాపు రూ. వంద కోట్ల బడ్జెట్ నిర్మిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు చైతూ. కానీ మీకు ఓ విషయం తెలుసా.. ? సినీరంగంలోని ఓ హీరోయిన్ చైతుకు స్నేహితురాలిగా, ప్రేమికురాలిగా, తల్లిగా కనిపించింది. తను మరెవరో కాదండి.. హీరోయిన్ లావణ్య త్రిపాఠి. అక్కినేని హీరోలు అందరూ కలిసి నటించిన మనం చిత్రంలో చైతూకు స్నేహితురాలిగా కనిపించింది. ఆ తర్వాత వీరిద్దరు కలిసి యుద్ధం శరణం అనే లో హీరోహీరోయిన్లుగా నటించారు. ఇక సూపర్ హిట్ బంగార్రాజు లో చైతూను నాగార్జున, లావణ్య దంపతులుగా చూపించారు. అంటే.. ఇందులో చైతూకు తల్లిగా లావణ్య త్రిపాఠి అని అర్థం. అలా చైతుకు ఫ్రెండ్, లవర్, తల్లిగా కనిపించింది లావణ్య.